Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



నేటి నుండి సప్త శనివారాల వ్రతాలు మొదలు

లోపలి పేజీలో

విజయవాడ Vijayawada | సంపుటి:14 | సంచిక:63 | శనివారం | జులై 12, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.14 | Issue No.63 | Saturday | 12 July 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




# జనమే బలం

## బలమైన ఆర్థిక వనరు జనాభానే

జనాభా నిర్వాహణకు ఉత్తమ పాలసీలు అమలు
ప్రభుత్వ ఆఫీసుల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం
జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ప్రపంచం ఆధారపడే పరిస్థితి
ఖర్చులు పెరగడం, ఆదాయం లేకపోవడం పెరుగుదలకు సమస్య
నాడు కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా.. నేడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా
దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ స్ఫూర్తిని కొనసాగించాలి
భవిష్యత్తులో మానవ వనరులు కొరత రాకుండా ఉండాలంటే.. రాష్ట్రంలో ఫెర్టిలిటీ రేట్ పెరగాలి
-ప్రపంచ జనాభా దినోత్సవం అమరావతి సమ్మిట్‌లో

**ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
దేశానికి బలమైన ఆర్థికవనరు జనాభేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. జనాభా పెరుగుదలకు త్వరలో మంచి పాలసీ తీసుకొస్తామని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని చెప్పిన గురజాడ అప్పారావు స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సచివాలయం వద్ద ప్రపంచ జనాభా దినోత్సవంపై మొదటి అమరావతి సమ్మిట్‌కు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జనాభా నిర్వహణా విధానం ప్రతి కుటుంబం ముఖ్యం-మీ అభిప్రాయం మార్గదర్శనం అనే కాన్సెప్ట్‌తో రూపొందించిన సర్వేను సీఎం ప్రారంభించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రత్యుత్పత్తి రేటు పెరగాలిసమైక్యాంధ్రలో జనాభా నియంత్రణను ఉద్యమంలా చేపట్టామని, ఇప్పుడు జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అగ్రదేశాలతో భారత్ పోటీ పడుతోందంటే దానికి జనాభానే కారణమని అన్నారు. 'ఒకప్పుడు జనాభా పెద్ద సమమ్యగా ఉండేది. 2004కు ముందు సీఎంగా ఉన్నప్పుడు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చాను. ఇద్దరు పిల్లల కంటే ఎక్కుమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులని చేస్తూ చట్టాన్ని తెచ్చాను. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ ఉన్నవారు స్థానిక సంస్థల్లో పోటీకి అర్హులుగా చట్టం తీసుకురావాల్సిన అవసరం ఏర్పడింది. దేశం అంటే రాష్ట్రాలు, ప్రాంతాలు, పట్టణాలు, సరిహద్దులు, భూభాగాలు మాత్రమే కాదు, దేశం అంటే మనుషులు' అని సీఎం చంద్రబాబు అన్నారు. మన బలం మానవ వనరులు1989 జూలై 11న ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్య సమితి జూలై 11వ తేదీని ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. 'ఈ రోజు ప్రపంచంలో 10 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్నవారు 1.8 బిలియన్లు ఉన్నారు. ఒకప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవారు. కానీ జనాభా ఉన్న దేశాలవైపే అగ్రరాజ్యాలు చూడాల్సి వస్తోంది. జనాభా ఎప్పటికీ భారం కాదు...అదే మనకు తిరుగులేని ఆస్తి. ఎక్కువ జనాభా ఉన్న మన దేశంలో అభివృద్ధి సాధ్యమా అనే పరిస్థితి నుంచి ఆ జనాభానే మనకు అడ్వాంటేజ్‌గా మారింది. 140 కోట్ల జనాభా కలిగి ఉన్న మన దేశం చైనాను కూడా వెనక్కు నెట్టింది' అని ముఖ్యమంత్రి అన్నారు. యువశక్తి తగ్గి...వృద్ధులు పెరుగుతున్నారుప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జనాభాతో పాటు జననాల రేటు తగ్గిపోతోందని చంద్రబాబు అన్నారు. యువశక్తి తగ్గిపోయి వృద్ధులు పెరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఏ దేశంలోనైతే వయోజన సమస్య వస్తుందో అక్కడ వృద్ధిరేట్ నిలిచిపోతుంది. భవిష్యత్‌లోనూ సమస్యలు వస్తాయి.

మిగతా 2లో

## బీహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ ప్లాన్ : రాహుల్ గాంధీ



2

## సిద్ధరామయ్యను అవమానిస్తారా?: రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం





## 75 ఏళ్లకు రిటైర్మెంట్.. ప్రధాని మోదీ గురించేనా?

### - RSS చీఫ్ మోహన్ భగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పోస్ట్


న్యూఢిల్లీ:రాజకీయ నాయకులు ఎవరైనా సరే 75 ఏళ్లు నిండగానే రిటైర్మెంట్ తీసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ వ్యాఖ్యలను ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది. మోదీకి ఈ ఏడాది 75 ఏళ్లు నిండనున్నాయి. కనుక మోదీని ఉద్దేశించే భగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది.

ఇంతకీ ఏం జరిగిందంటే?ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ మాట్లాడుతూ, రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. "75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే, మనం ఒక నిర్దిష్ట వయస్సుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం కాస్త పక్కకు జరిగి, వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలి" అని పింగ్లే చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. ఇది కాస్తా రాజకీయ దుమారానికి కారణమైంది.

మోదీ రిటైర్ అవుతారా?

ఈ ఏడాది (2025) సెప్టెంబరుతో ప్రధాని నరేంద్ర మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే మోహన్ భగవత్ రిటైర్మెంట్ ప్రస్తావన చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. "పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఎలాంటి స్వాగతం లభిస్తుందో చూడండి!

ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి ప్రధాని మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయనే విషయాన్ని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ గుర్తుచేస్తున్నారు. అలాగే భగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలి" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అందులో "ఒక్క దెబ్బకు రెండు పిట్టలు" అంటూ ఎద్దేవా చేశారు.



## నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే: అనిత

చదువుకు మించిన ఆస్తి లేదన్న అనిత
తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువేనని వెల్లడి
అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచన

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు, తప్పుడు పోస్టులు పెట్టేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. సామా జిక మాధ్యమాల పట్ల పిల్లలు అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. ఆడ, మగ అనే తేడా లేకుండా ఇద్దరినీ తల్లిదండ్రులు సమానంగా చూడాలని అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో

## మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన 'మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) 2.0' కార్యక్రమం విజయవంతం అయిందని చెబుతూ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు.సమాజం స్వచ్ఛందంగా అందించిన మద్దతు విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచడం, విద్యార్థుల ప్రగతిని సమీక్షించడం, పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

'మెగా పీటీఎం 2.0' ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు సంబంధించిన



అనేక అంశాలపై చర్చించడం జరిగిందని మంత్రి వివరించారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి, వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు.

భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నారా లోకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపడమే కాకుండా, వారి భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్రను మరింత క్రియాశీలం చేసిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## ఏపీలో మహిళా భద్రత శూన్యం

ఆఖరికి ప్రభుత్వ విద్యా సంస్థల్లోనూ కీచకపర్వం
చంద్రబాబు అసమర్థ పాలనకు ఈ ఘటన తార్కాణం
విశాఖపట్నం వైయస్‌ఆర్‌సీపీ నగర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ, వైయస్‌ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి



ప్రజాభూమిప్రతినిధి,విశాఖపట్నం:
కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో మహిళల రక్షణ పూర్తిగా కనుమరుగైందని ఎమ్మెల్సీ, వైయస్‌ఆర్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి మండిపడ్డారు. విశాఖపట్నం పార్టీ నగర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆఖరికి ప్రభుత్వ విద్యా సంస్థల్లో కూడా ఆడపిల్లలకు రక్షణ లేదంటే రాష్ట్రంలో చంద్రబాబు పాలన

మిగతా 2లో

## ప్రభుత్వం విఫలమైన ప్రతి చోటా బాధితులకు అండగా వైయస్ జగన్

మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విఫలమైన ప్రతిచోటా బాధితులకు అండగా వైయస్ జగన్ నిలబడుతున్నారని మాజీ మంత్రి, వైయస్‌ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రా మయ్య (నాని) అన్నారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అటు హామీల అమలుతో పాటు, ఇటు రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించడంలో చంద్రబాబు నేతృత్వంలోని

మిగతా 2లో

## నా తండ్రి నాకు ఇచ్చిన ఆస్తి ఇదే: అనిత

మొదటిపేజీ తరువాయి

తాను ఒకప్పుడు టీచర్ అని చెప్పుకోవడానికి ఎంతో గర్వపడతానని అనిత అన్నారు. తన తండ్రి తనకు ఇచ్చిన ఆస్తి చదువు అని తెలిపారు. చదువుకు మించిన ఆస్తి లేదని చెప్పారు. కనిపించే దేవత అయిన అమ్మను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు అందరూ చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని చెప్పారు. జగన్ పాలనలో గంజాయి ఏరులై పారేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలను రద్దు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చుదామని పిలుపునిచ్చారు. గంజాయి మత్తులో పిల్లల జీవితాలు నాశనం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## మాటలే కాదు.. చేతల్లోనూ 'రేవంతుడే'



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం కీలక వ్యాఖ్యలతో మార్మోగిపోయింది. ఈ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ప్రశంసల జల్లు కురిపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి చర్యను ఆమె చారిత్రక నిర్ణయంగా అభివర్ణించారు."రాజకీయ నాయకులు ఎన్నో మాటలు చెప్పారు కానీ, ఆ మాటలకు అర్థం వచ్చేలా చేసి చూపించింది మాత్రం సీఎం రేవంత్ రెడ్డి" అని రేణుకా చౌదరి స్పష్టం చేశారు. ఇది కేవలం రాజకీయ నిర్ణయం కాదని, సామాజిక న్యాయానికి, సమానత్వానికి నాంది అని ఆమె పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా తెలంగాణ ఒక ఆదర్శంగా నిలుస్తోందని ఆమె గర్వంగా తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ ఇది గర్వించదగిన విషయం అని అన్నారు.

రేణుకా చౌదరి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, "రాజీవ్ గాంధీ ఒక్క సంతకంతో మహిళల జీవితాలను మార్చారు. ఇప్పుడు రాహుల్ గాంధీ హయాంలో బీసీలకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్ప విషయం. 42 శాతం రిజర్వేషన్ నిర్ణయం దేశానికే మార్గదర్శిగా నిలుస్తుంది" అని ఉద్ఘాటించారు. ఈ నిర్ణయం జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారిందని, తాను దేశవ్యాప్తంగా అనేక అభినందన సందేశాలు అందుకుంటున్నానని పేర్కొన్నారు. కార్యకర్తలలో ఎనలేని ఉత్సాహం కనిపిస్తోందని, న్యాయం చేయగలిగే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని ఆమె గర్వంగా ప్రకటించారు.బీఆర్ఎస్ పార్టీపై కూడా రేణుకా చౌదరి తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. "వాళ్లు పూటకోసారి పార్టీ పేరు మారుస్తుంటారు. కేసీఆర్ ఆరోగ్యం బాగుండాలి.. ఎందుకంటే వాళ్లు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మేమే అధికారంలో ఉంటాం" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్‌లో గ్రూపులు పుట్టుకొచ్చాయని, ఎమ్మెల్సీ కవిత గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని ఆమె పరోక్షంగా చురకలు అంటించారు. చివరగా రేణుకా చౌదరి మాట్లాడుతూ, ‘‘ఇన్ని సంవత్సరాలుగా నాయకులు చెప్పింది ఖాళీ మాటలే. కానీ ఇప్పుడు రాష్ట్రానికి అసలైన నాయకుడు లభించాడు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం దేశానికే మార్గం చూపుతుంది. చేతి గుర్తు అన్నది దేశాన్ని ముందుకు నడిపే సత్తా ఉన్న చిహ్నం’’ అని ముక్తకంఠంతో పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి నాయకత్వం, కాంగ్రెస్‌కు తిరిగి శక్తినిచ్చి, మునుపటి వైభవాన్ని తెస్తుందనే విశ్వాసం ప్రజలలో బలపడుతోంది.

# జనమే బలం

మొదటిపేజీ తరువాయి

అభివృద్ధి చెందిన దేశాల్లో సంతానోత్పత్తి రేట్ పడిపోతోంది. అమెరికాలో 1.62 శాతం, యూకేలో 1.54 శాతం, హంగేరిలో 1.50 శాతం, ఫ్రాన్స్‌లో 1.49 శాతం, రష్యాలో 1.47 శాతం, జర్మనీలో 1.46 శాతం, కెనడాలో 1.33 శాతం, జపాన్‌లో 1.23 శాతం, చైనాలో 1.02 శాతం, సింగపూర్‌లో 0.96 శాతం ఉంది. సంపన్న దేశాల్లో తక్కువ జననాల రేటు కన్పిస్తోంది. 2.1 కంటే తక్కువ ఉంటే జనాభా తగ్గిపోతుంది. మన దేశంలో బీహార్ 3.0, మేఘాలయ 2.9, యూపీ 2.4, జార్ఖండ్ 2.3, మణిపూర్ 2.2, తమిళనాడు 1.8, తెలంగాణ 1.8, కేరళ 1.8, కర్ణాటక 1.7, ఏపీ 1.7 శాతంగా ఉన్నాయి. జనాభా సమతుల్యత సాధించాలంటే 2.1 రేట్ ఉండాలి. అప్పుడే జనన మరణాలు సమతుల్యంగా ఉంటాయి’ అని సీఎం వివరించారు.పిల్లలను కనేవారికి విదేశాల్లో ప్రోత్సాహకాలుపిల్లలను కనేవారికి కొన్ని దేశాలు ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఆయా దేశాల్లో పిల్లలను కనే వారికి ఇస్తున్న ప్రోత్సాహకాల గురించి వేదికపై చదివి వినిపించారు. ‘జపాన్‌లో పిల్లలు స్కూలుకు వెళ్లే వరకు చైల్డ్ కేర్ సేవలను అందించడంతో పాటు పిల్లల చదువుకు ఆర్థిక సాయం లేదా ఉచిత విద్యను అందిస్తున్నారు. ఎక్కువమంది పిల్లలుంటే ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సాయంతో పాటు తక్కువ రెంట్‌తో ఇల్లు అద్దెకు ఇస్తున్నారు. దక్షిణ కొరియా దేశంలో నెలవారీగా ప్రత్యక్ష నగదు బహుమతులు అందించడంతోపాటు వివాహం, కాన్పులకు, ఐవిఎఫ్ గర్భధారణకు సాయం చేస్తున్నారు. సింగపూర్ దేశంలో బేబీ బోనస్ స్కీమ్ కింద పుట్టిన ప్రతి శిశువు కోసం కొంత నగదు అందిస్తున్నారు. మ్యాచ్ సేవింగ్స్ కింద ప్రభుత్వ సొమ్మును జోడించి పిల్లల ఖాతాల్లో వేస్తున్నారు. రష్యాలో రెండవ బిడ్డను కంటే ఫ్రీ హెల్త్‌కేర్ కింద గర్భిణీలకు ఉచిత వైద్యం అందిస్తున్నారు. హంగేరీలో నలుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారికి జీవితాంతం ఆదాయ పన్ను నుంచి మినహాయింపు ఇస్తున్నారు. చైనాలో ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలుంటే రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నారు’ అని వివరించిన సీఎం.. మరికొన్ని దేశాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను కూడా వివరించారు. అగ్రస్థానంలో భారతీయులే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో మన దేశంలో సుస్థిర పాలన, అభివృద్ధి జరుగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలతో 1995లో టెక్నాలజీ విప్లవం వచ్చిందన్నారు. ఐటీతో ప్రపంచవ్యాప్తంగా మన భారతీయులు అగ్రస్థానంలో నిలిచారన్నారు. ‘అమెరికాలో 43 దేశాలకు చెందిన 125 మంది బిలీనియర్లలో మనవారు 10 మంది ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం మన భారతీయులకే వస్తోంది. 2047 వరకూ జనాభా పరమైన ప్రయోజనం ఉన్నప్పటికీ... సరైన సమయంలో పరిష్కార మార్గాలు అవలంభిస్తే విజేతలుగా నిలుస్తాం. ప్రపంచంలో ఉన్నవారిని కలుపుకుని చూసుకుంటే గ్రోత్‌రేట్‌లో 4వ స్థానంలో ఉన్నాం. మనం తీసుకునే పబ్లిక్ పాలసీలు ఆర్థిక అసమానతలు తొలగించి, మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వగలిగినప్పుడే నిజమైన సుస్థిరత సాధ్యమవుతుంది.’ అని అన్నారు. ఖర్చులు పెరుగుతున్నాయని పిల్లల్ని కనడం లేదుజనాభా తగ్గిపోతే వృద్ధి రేటు పడిపోతుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా పెరుగుదలపై సమావేశంలో పోల్ నిర్వహిస్తే ఇద్దరు పిల్లలుండాలని 67.41 శాతం మంది, ఒకరే ఉండాలని 12.34 శాతం మంది, ముగ్గురు పిల్లలుండాలని 19.88 శాతం మంది అభిప్రాయపడ్డారని వివరించారు. పిల్లలను కనడానికి యువత ఆస్తకి చూపడం లేదని, చాలా మంది భార్యాభర్తలు పిల్లలను వద్దనుకునే పరిస్థితికి వచ్చారని అన్నారు. ఖర్చులు పెరుగుతాయని పిల్నల్లి కనడానికి ఇష్టపడటం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు.ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతున్నాయిఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని, రానురాను అవి కనుమరుగవుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ‘గత కొన్నేళ్ల వరకు ఇంట్లో ప్రతి ఒక్కరికీ 5 కేజీల చొప్పున బియ్యం ఇచ్చేవాళ్లం. ఐదుగురు ఉంటే 25 కేజీలు ఇచ్చేవాళ్లం. అంతకంటే ఎక్కువమంది ఉంటే బియ్యం ఇచ్చేవాళ్లం కాదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఒక కుటుంబంలో పది మంది ఉన్నా 50 కేజీల కంటే ఎక్కువ ఇచ్చేదానిపై ఆలోచిస్తున్నాం. దక్షిణ భారత దేశంలో జనాభా తగ్గిపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. భవిష్యత్‌లో పార్లమెంటు సీట్లు పెరుగుతాయి.. కానీ దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలకు సీట్లు తగ్గిపోతాయని కొందరు ఆందోళన చెందుతున్నారు. ’ అని అన్నారు. మహిళల కష్టాన్ని గుర్తించాం..తాను మహిళా పక్షపాతిని, కొందరు మగవాళ్లు ఇంటి బాధ్యత అంతా ఆడవాళ్లదే అన్నట్టు వ్యవహరిస్తారని, అది సమంజసం కాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆడ, మగ ఇద్దరూ సమానమేమనని, మగవారితో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని అన్నారు. ‘సాఫ్ట్ వేర్ రంగంలో భర్తల కంటే భార్యల ఆదాయమే ఎక్కువ ఉంది. మహిళా శక్తి గుర్తించి న్యాయం చేసిన టీడీపీ. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారు. మహిళా యూనివర్సిటీ పెట్టారు. ఇంటికే పరిమితమైన మహిళల కోసం నేను డ్వాక్రా, మెప్మా సంఘాలు పెట్టి ఆర్థిక చేయూత అందించాను. నా తల్లి కట్టెల పొయ్యిపై వంట చేసేప్పుడు పడిన కష్టం చూసి ఏ ఆడబిడ్డకు అలాంటి కష్టం రాకూడదని దేశంలోనే మొదటిసారిగా దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. మహిళలకు కాలేజీల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఆర్టీసీ కండక్టర్లుగా నియమించాం.’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేశారు. సభికులతో ముఖాముఖి..ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన తొలి సదస్సుకు వచ్చిన వారితో ముఖ్యమంత్రి కాసేపు మాట్లాడారు. జనాభా నిర్వహణపై వాళ్ల అభిప్రాయాలు అడిగారు. ఈ క్రమంలో కొందరు తమ అభిప్రాయాలు చెప్పడంతో పాటు.. కొన్ని సందేహాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ‘నేను ఇటీవల కుప్పం వెళ్లినప్పుడు ఒక ఉమ్మడి కుటుంబాన్ని చూశా. మూడు తరాలవారు కలిసి ఉంటున్నారు. పనులే కాదు సంపద కూడా వారు పంచుకుంటున్నారు. ప్రభుత్వాలు కూడా ఎక్కవ మంది ఉంటే తక్కువ డబ్బు ఇస్తున్నాయి. ఇకపై జనాభా నియంత్రణ కాకుండా జనాభా నిర్వహణ విధానంతో ముందుకెళతాం. జనాభా పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెడతాం. ఎక్కువ మంది పిల్లలను కనేవారికి ప్రోత్సాహకాలు అందిస్తాం. పిల్లలు ఇంటికి సంపద. పిల్లలు పుడితే ఇంటికి కళ వచ్చిందని సంబరాలు చేసుకునేవాళ్లం. ఎన్టీఆర్ తాతమ్మ కల అనే సినిమా తీశారు. ఎందరు పిల్లలుంటే అంత సంతోషమని అందులో చూపించారు. పిల్లలను కనే వరం భగవంతుడు మహిళలకు ఇచ్చాడు.' అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మైనా మహిళా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సుహానీ జలోటా, పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ ఎమ్.ప్రకాశమ్మ, ప్రొఫెసర్ సంజయ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ ప్లాన్

న్యూఢిల్లీ:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిప్పుల చెరిగారు. మహారాష్ట్రలో చేసినట్లుగానే త్వరలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు ఈ చర్యను అడ్డుకుంటాయని చెప్పారు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో జరిగిన సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎన్నికల సంఘం తమ విధులను నిర్వర్తించడం లేదని, బీజేపీకి ప్రయోజనాలు చేకూర్చేందుకు పని చేస్తుందని విమర్శించారు.

మేం ప్రభుత్వ సంస్థల్ని స్థాపిస్తే- బీజేపీ ప్రైవేటు పరం చేస్తోంది: ఖర్గే

బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన ‘సంవిధాన్ బచావో’ కార్యక్రమంలో పాల్గొన్న ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా 160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే, బీజేపీ ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని దుయ్యబట్టారు.

ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతోందని మండిపడ్డారు.

బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని మండిపడ్డారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలని పేర్కొన్నారు. పేదలు, గిరిజనుల కోసం 2006లోనే అటవీ హక్కుల చట్టాన్ని కాంగ్రెస్ తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కానీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దీనిని బలహీనం చేస్తుందని ఆరోపించారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై బీజేపీ మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హితవు పలికారు.

## సిద్ధరామయ్యను అవమానిస్తారా?: రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం

**ఢిల్లీకి వచ్చిన సిద్ధరామయ్యకు దొరకని రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్**

**సొంత పార్టీ నేత, సీఎంను అవమానించారని బీజేపీ విమర్శలు**

**గాంధీ కుటుంబం కర్ణాటక కాంగ్రెస్ నేతలను గతంలోనూ అవమానించిందని ఆరోపణ**

న్యూఢిల్లీ:సొంత పార్టీకి చెందిన ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఢిల్లీకి వచ్చి అపాయింట్‌మెంట్ కోరితే కలవకుండా అవమానిస్తారా? అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కర్ణాటకలో కొంతకాలంగా అధికార మార్పిడిపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం ఢిల్లీకి వచ్చారు. రాహుల్ గాంధీని కలవాలని ప్రయత్నించగా ఆయనకు అపాయింట్‌మెంట్ లభించలేదు.ఈ అంశంపై బీజేపీ స్పందిస్తూ, "మీ పార్టీ నేత, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి మిమ్మల్ని కలిసేందుకు ఢిల్లీ వరకు వస్తే ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా అవమానిస్తారా?" అని బీజేపీ నేత అమిత్ మాలవీయ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ నాయకులను గాంధీ కుటుంబం అవమానించడం ఇదే మొదటిసారి కాదని ఆయన ఆరోపించారు. గతంలో వీరేంద్ర పాటిల్‌ను రాజీవ్ గాంధీ అప్రజాస్వామికంగా ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి అవమానించారని ఆయన గుర్తు చేశారు.ఇప్పుడు సిద్ధరామయ్యపై కుట్ర పన్ని డీకే శివకుమార్ ముఖ్యమంత్రి పీఠాన్ని లాక్కోవాలని చూస్తున్నప్పటికీ, రాహుల్ గాంధీ మాత్రం ఈ విషయంపై ఆయనతో చర్చలు జరపడానికి అవకాశం ఇవ్వకుండా అవమానించారని విమర్శించారు. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీతో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సమావేశమయ్యారు. అయితే, సిద్ధరామయ్యకు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ మాత్రం లభించకపోవడం చర్చనీయాంశంగా మారింది

## ఏపీలో మహిళా భద్రత శూన్యం

మొదటిపేజీ తరువాయి

ఎంత అధ్వాన్నంగా ఉందో తెలుస్తోందని అన్నారు. ఆడపిల్లల జోలికి వస్తే తాట తీస్తానంటూ డైలాగులు చెప్పే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాను ప్రాతినిధ్యం వహించే జిల్లాలోని రంగరాయ మెడికల్ కాలేజీలో జరిగిన ఘటనపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. మహిళా హోంమంత్రిగా రాష్ట్రంలో స్త్రీల రక్షణకు ముందుండాల్సిన అనిత నిత్యం వైయస్ జగన్‌పై రాజకీయ విమర్శలు చేయడానికే పరిమితమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంగా చంద్రబాబు చేతకానితనం, అసమర్థత కారణంగా నేడు ఆడపిల్లలు ప్రభుత్వ విద్యాసంస్థల వైపు వెళ్ళేందుకే భయపడే పరిస్థితిని తీసుకువచ్చారని ధ్వజమెత్తారు.ఇంకా ఆమె ఎమన్నారంటే...కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో మహిళలు, ఆడపిల్లపై అరాచకాలు పెరిగిపోయాయి. పనిలోనూ, కాలేజీలోనూ, చివరికి ఇళ్లలో కూడా మహిళలకు రక్షణ లేకుండా పోయింది. కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో నెల రోజులుగా ల్యాబ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న వ్యక్తి విద్యార్థినుల శరీర భాగాలు ఫోటో తీసి, తిరిగి వాళ్లకు పంపించి బ్లాక్ మెయిల్ చేస్తున్న విషయం ఫిర్యాదు చేసినా నిందితులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. రంగరాయ వైద్య కళాశాల విద్యార్థినిలు ల్యాబ్ అసిస్టెంట్ చేస్తున్న దురాగతంపై యాజమాన్యానికి ఫిర్యాదు చేస్తే తూతూ మంత్రంగా కమిటీ వేసి చేతులు దులుపుకోవడం అత్యంత దుర్మార్గం. రంగరాయ వైద్య కళాశాలలో జరుగుతున్న లైంగిక వేధింపులను సాక్షి ఇవాళ వెలుగులోకి తీసుకొచ్చిన తర్వాత అందరూ స్పందించడం మొదలుపెట్టారు. బాధిత బాలికలు రంగారాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కు మెయిల్ ద్వారా ఫిర్యాదు చేస్తే వాళ్లు కమిటీ వేశారే తప్ప ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసి ఊదరగొట్టిన శక్తి యాప్ వలన ఉపయోగం లేకుండా పోయింది.మానవత్వం గురించి ప్రసంగాలిచ్చే హోంమంత్రి ఈ దారుణ ఘటనపై ఏం సమాధానం చెబుతారు. రంగనాయ ఘటనలో యాభై మంది విద్యార్థినులు కన్నీటితో తమ గోడు చెబుతుంటే, హోంమంత్రి అనిత తన అసమర్థతకు సిగ్గుపడాలి. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై అత్యాచార ఘటనలు రోజురోజుకీ పెచ్చు మీరుతున్నాయి. ఒకదాన్ని మించి మరొక దారుణమైన ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మహిళల భద్రతకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వం విఫలమైన ప్రతి చోటా బాధితులకు అండగా వైయస్ జగన్

మొదటిపేజీ తరువాయి

కూటమి సర్కార్ పూర్తిగా వైఫల్యం చెందిందని మండిపడ్డారు. మామిడి రైతుల కోసం బంగారుపాళెం వెళ్ళేందుకు వైయస్ జగన్ సిద్దమపడిన తరువాతే ప్రభుత్వంలో కనీస కదలిక వచ్చిందని అన్నారు. చంద్రబాబు అసమర్థ పాలనను ఎత్తి చూపుతున్న వైయస్ జగన్ ఉనికినే ఓర్వలేని స్థాయికి కూటమి సర్కార్, దానికి భజన చేసే ఎల్లో మీడియా చేరుకుందని, దానిలో భాగంగానే కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. రైతుల సమస్యలపై ప్రతిపక్ష నేత వైయస్ జగన్ స్పందించి మాట్లాడేవరకు కూడా ప్రభుత్వంలో చలనం ఉండటం లేదు. ప్రభుత్వం స్పందించదు. మద్దతు ధర ప్రకటిం చదు. రైతులను పరామర్శించరు. కానీ వారి పక్షాన వైయస్ జగన్ వెళ్లి గళం విప్పితే మాత్రం ఓర్వలేరు. పొగాకు రైతుల కోసం వైయస్ జగన్ పొదిలి వెళితే కొంతమంది పచ్చ సైకో బ్యాచ్‌ను రెచ్చగొట్టి అక్కడ మోహరించి పోలీసుల పహా రాతో మా ర్యాలీ మీద దాడులు చేయించారు. దానిపై ప్రజల దృష్టిమ రల్చేందుకు 10 తెలుగుదేశం అనుకూల మీడియా ఛానెళ్లలో డిబేట్లు పెట్టించి మా నాయకులు జగన్ మీద విషం చిమ్ముతున్నారన్నారు.

ప్రజాభూమి


## జాప్ విశాఖ శాఖ అధ్యక్షులుగా కీర్తన్

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ విశాఖ శాఖ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ కె.ఎం. కీర్తన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నగరంలోని గిరిజన భవన్ లో జరిగిన ఉత్తరాంధ్ర జాప్ ప్రతినిధులతో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాప్ విశాఖ శాఖకు నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కె ఎం కీర్తన్, ప్రధాన కార్యదర్శిగా జేవీకే అప్పలరాజులతో మిగిలిన కార్యవర్గం అంతా ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ ఎన్నిక ప్రక్రియ జాప్ వ్యవస్థాపకులు ఉప్పల లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షులు రవితేజ, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ఎన్ యు జె కార్యదర్శి శశి పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా జాప్ విశాఖ విశాఖ అధ్యక్షులు కీర్తన్, ప్రధాన కార్యదర్శి అప్పలరాజులు మాట్లాడుతూ కార్యవర్గం అంతా సమిష్టిగా సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. పాత్రికేయుల హక్కుల సాధనకు నిరంతరం రాజీలేని పోరాటం సాగిస్తామన్నారు. జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని ప్రధానంగా తమ సభ్యులకు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పలు కార్యక్రమాలను అమలు చేస్తామని తెలియజేశారు.

## పార్టీలకతీతంగా వాసుపల్లి సేవలు...
### టిడిపి వార్డు నేతకు రూ. 5000 ఆర్థిక సాయం...

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



దక్షిణ నియోజకవర్గంలో నిస్వార్ధ సేవలు అందించే మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పార్టీలకు అతీతంగా 36వ వార్డుకు చెందిన టిడిపి నేతకు రూ. 5000 మెడికల్ ఖర్చులకు అందజేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం రమేష్ రెడ్డికి సొంత నిధులతో ఐదు వేల నగదును అందజేశారు. టీడీపీ పార్టీలో విశేషాలు అందించి ఇటీవల షుగర్ వ్యాధి వలన తన ఎడమ కాలును తొలగించడం జరిగింది. విషయం తెలుసుకున్న వాసుపల్లి గణేష్ కుమార్ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆయనకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ కులం మతం, పార్టీ చూడకుండా సేవ చేయాలన్న జగనన్న ఇన్స్పిరేషన్ తో తోచిన సహాయం అందించగలుగుతున్నానని చెప్పారు. నిస్వార్ధ ప్రజా సేవతోనే నాయకుడు కాగలడని, స్వార్ధపూరిత రాజకీయాలు తనకు మొదటి నుండి అలవాటు లేదని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు. తనను నమ్మిన ప్రజలకు కార్యకర్తలకు ఎప్పుడు అండగా నిలవడమే తన లక్ష్యమని వాసుపల్లి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అంగనవాడి వైస్ ప్రెసిడెంట్ కొల్లి సత్యవతి , సౌత్ అంగనవాడి ప్రెసిడెంట్ కొణతాల కృష్ణవేణి, అరుగుల రాజు,కోరాడ సురేష్, పిల్లి అజయ్ రెడ్డి చింతకాయల వాసు, గంగళ్ల రామరాజు, బూరెల చిన్న, తమ్మినేని శీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్పీలకు ట్యాబ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



దక్షిణ నియోజకవర్గంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) లో విధులు నిర్వహిస్తున్న రిసోర్స్ పర్సన్ లకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా జోనల్ కార్యాలయంలో ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్పీలు ద్వారా పొదుపు సంఘాల అందించే పలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు వేగవంతంగా ప్రజలకు అందుతాయని తెలిపారు. ప్రభుత్వ సర్వేలు త్వరితగతిన పూర్తి చేయడం కోసం ఆర్పిఎల్ కు ట్యాబ్ లుపంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో సౌత్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుధాకర్ , జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట శివ ప్రసాద్ రెడ్డి బిజెపి నియోజకవర్గ నేత శంకర్రావు గారు , కార్పొరేటర్లు, కూటమి శ్రేణులు తో పాటు స్థానిక జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు , ఏపీ డి పద్మ , సివోలు, ఆర్పీలు పాల్గొన్నారు.


ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యం లో కలెక్టరేట్ వద్ద ఆందోళన

## లోకేష్ యువగలం పాదయాత్రలో ఇచ్చిన హామీ ఏమైంది?

**జీవో నంబర్ 77 ఎప్పుడు రద్దు చేస్తారు?డిగ్రీ అడ్మిషన్స్ ఆఫ్ లైన్ విధానంలో కొనసాగించాలి.**

**(ఏఐఎస్ఎఫ్) జిల్లాకార్యదర్శి యు.నాగరాజు**

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విశాఖ కలెక్టరేట్ వద్ద విద్యార్థులతో ఆందోళన నిర్వహించడం జరిగింది. అనంతరం ఏ.వో.ఈశ్వరరావు గారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భం ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు మాట్లాడుతూ గతం లో యువగలం పాదయాత్రలో ప్రస్తుత విద్యాశాఖామంత్రి నార లోకేష్ అధికారంలోకి రాగానే ప్రైవేట్ పీజీ కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు అన్యాయం చేసే జీవో 77 వంద లోజులలో రద్దు చేస్తామని చెప్పి విద్యార్థులను మోసంచేశారని అన్నారు. ఈ జీవో ద్వారా అనేక మంది విద్యార్థులు పీజీ విద్యకు దూరం అవుతున్నారని తెలిపారు.అలాగే పెండింగ్ లో వున్న 6,400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చెయ్యాలని కోరారు.ఈ బకాయిల కారణంగా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్స్ కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గత బడ్జెట్ సమావేశాల సమయంలో 3,900 కోట్లు నుండి 2,600 కోట్లు విడుదల చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విద్యార్థులకు అందలేదని అన్నారు.అలాగే డిగ్రీ అడ్మిషన్స్ ఆఫ్ లైన్ విధానం లో కొనసాగించాలని తెలిపారు.ఇవి ఏమి చెయ్యకుండా కేవలం మహానాడు,పి.టి.యం మీటింగ్ లు పెట్టినంతమాత్రాన ఉపయోగం లేదని ఇది ముమ్మాటికి విదార్థులను ,తల్లిదండ్రులను మోసం చేయడమే అని అన్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి లోకేష్ ఈ యొక్క సమస్యలు పరిష్కరించాలి కోరారు లేని పక్షం లో మరింత ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు పి.శేఖర్,సహాయకార్యదర్శి హేమానంద్,ఉపాధ్యకులు జే.అభిషేక్,కార్యవర్గ సభ్యులు గ్రేస్ ప్రకాష్,గణేష్,సూర్య,అభి, నాయకులు, విద్యార్థులు అధిక పాల్గొన్నారు.

## అక్రమ కలపను స్వాధీనం చేసుకున్న అటవీశాఖ అధికారులు.

ప్రజాభూమి, వెలేరుపాడు





ఓ వ్యాన్ పై అక్రమంగా తరలిపోతున్న టేకు కలపను శుక్రవారం అటవీశాఖ అధికారులు వసంతవాడ గ్రామ సమీపంలో స్వాధీనం చేసుకుని కుక్కునూరు రేంజ్ కార్యాలయానికి తరలించారు. కలప అక్రమంగా తరలిస్తున్నారని వసంతవాడ గ్రామానికి చెందిన కొందరు యువకులు వ్యాన్ ను అడ్డగించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వటంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని వ్యాన్ తో సహా కలపను స్వాధీనం చేసుకొని కుక్కునూరు రేంజ్ కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ రేంజర్ కృష్ణకుమారి, సెక్షన్ ఆఫీసర్ పెరుమాళ్ళు, బీట్ ఆఫీసర్ ధనలక్ష్మి లు ఉన్నారు.

# కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది

## నాలుగేళ్లలో ఇంకా అభివృద్ధి చూస్తారన్న పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 19వ డివిజన్ ఇందిరా నగర్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిని అక్కడే ఉన్న సచివాలయ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించాలని సూచించారు. చాలా చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోవడంపై శ్రీరామ్ స్పందించారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి పథకాలు వచ్చేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ,తొలి ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. అలాగే సమస్యలను తెలుసుకునేందుకు తమకు ఇది మంచి అ వ కా శం గా భావిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల విధ్వంసం తర్వాత రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం వేగం పుంజుకుందన్నారు. 2029లోపు అమరావతి పూర్తవుతుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పై ప్రత్యేకంగా దృష్టి సారించారని.ఆ ప్రాజెక్టు మరో రెండేళ్లలో పూర్తి చేస్తారన్నారు. నాలుగేళ్లలో ప్రజలు మరింత అభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**-గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు**

**-'సుపరిపాలనలో తొలి అడుగు' లో మంత్రి కవితమ్మ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అభివృద్ధి, సంక్షేమం సుపరిపాలన ఏడాది కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందించారని మంత్రి సవితమ్మ తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. శుక్రవారం పరిగి మండలం పి. నరసాపురం గ్రామంలో మంత్రి సవితమ్మ పర్యటించి ప్రభుత్వం సంక్షేమం పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్, తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని, కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి వైసిపి పార్టీకి నిద్ర రావడంలేదని, ఏదో రకంగా బురదజల్లే కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రి కున్నారు. ఇచ్చిన హామీ మేరకు తక్కువ సమయంలోనే మెగా డీఎస్సీ పూర్తి చేశామని, త్వరలోనే అర్హత కలిగిన వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అదే విధంగా అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపుతున్నామని, ఉచిత ఇసుక అందజేశామని, ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలకు తారు రోడ్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, గోకులం షెడ్ లు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామన్నారు. త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామని, అదేవిధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కూడా కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాతో పాటు ఇంటిని నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు కూడా అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబువి అవకాశవాద రాజకీయాలు..

**రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'పై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన అనంత వెంకటరామిరెడ్డి, నరేష్‌రెడ్డి, ఇతర నేతలు**

ప్రజాభూమి, అనంతపురము




"రాజకీయాల్లో చంద్రబాబు అవకాశవాది. ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు. ప్రతిసారీ ప్రజలను మోసం చేస్తున్నారు" అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం అనంతపురంలోని ఆపిల్ గార్డెన్స్‌లో అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, 2014 నుంచి 2019 వరకు ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, మహిళలు, రైతులకు రుణమాఫీలు చేయలేదని, జగన్ సీఎం అయ్యాక నవరత్నాలు పథకాలు తీసుకొచ్చి అమలు చేశారని తెలిపారు. అలాగే "అమ్మ ఒడి, రైతు భరోసా పథకాలు దిగ్విజయంగా అమలు చేశారు. వసతిదీవెన, విద్యాదీవెన అందించాం. జగన్ ఇచ్చిన పథకాల కంటే ఎక్కువ పథకాలు అందిస్తామని ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చెప్పారు. ఏడాది గడిచినా ఇచ్చిన సూపర్ సిక్స్ అమలుకు నోచుకోలేదు. సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ఏడాదికి ప్రజలకు రూ.81 వేల కోట్లు అందించాలి. కానీ ఈ ప్రభుత్వం ఇవ్వలేకపోయింది " అని విమర్శించారు. వైసీపీ హయాంలో అమలు చేసిన అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనం.. రైతు భరోసాను అన్నదాత సుఖీభవ అని మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్‌ఆర్‌సీపీకి గత ఎన్నికల్లో 11 సీట్లు వచ్చినా.. ప్రజలు 40 శాతం మంది ఓట్లు వేశారని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసం పని చేస్తామని, మనం ఓడిపోయినా భయపడలేదని, రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని తీసుకొచ్చి అక్రమ కేసులు పెట్టినా.. అరెస్టులు చేసినా ఎవరూ భయపడడం లేదని అనంత వెంకట్రామిరెడ్డి అన్నారు. "వైసీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నాం. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలో పార్టీని పటిష్టం చేస్తున్నాం. కార్యవర్గాలు ఏర్పాటు చేశాం. త్వరలోనే డివిజన్, గ్రామ స్థాయిలో నియామకాలు పూర్తి చేస్తాం. అందరూ ఐకమత్యంతో 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'ను ప్రజల్లోకి తీసుకెళ్దాం.."అని పిలుపునిచ్చారు. ఈనెల 20వ తేదీ నుంచి ప్రతి డివిజన్‌లో 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' ప్రారంభిస్తున్నాం. కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి.." అని ఆయన కార్యకర్తలను ఉత్సాహపరిచారు. లోకేష్ మైండ్‌లో ఏం లేదని, అతడో అరాచక శక్తి. అతడికి రెడ్‌బుక్ రాజ్యాంగం తప్పితే ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు.

## కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

**-ఘనంగా ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని ఆ యూనియన్ రీజనల్ అధ్యక్షులు నారాయణస్వామి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రీజినల్ అధ్యక్షులు యూనియన్ జండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కార్మికులకు పంచిపెట్టారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీలో కార్మికుల ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను ఎంప్లాయిస్ యూనియన్ పరిష్కరించడం జరిగిందన్నారు. కార్మికులు ఉమ్మడిగా పోరాటాలు చేసి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ ప్రత్యేక చొరవ చూపినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మిక సమస్య పరిష్కారానికి ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎం. బాబయ్య, జీవి లక్ష్మి, టి.మల్లికార్జున, ఇర్షాదుల్లా, అశ్వర్థ,విఘ్నేశ్వర, ఏవివి ప్రసాద్, హనుమంత రెడ్డి , మాబు తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న గోదావరి వరద ఉధృతి

**ముందస్తుగా పునరావాసాలను ఏర్పాటు చేసుకున్న నిర్వాసిత ప్రజలు.**

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం. కొందరు భయంతో పునరావాసానికి ముందే విలువైన సామానులు తరలిస్తున్న వైనం.**









ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గోదావరినది ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు గోదావరినది స్వల్పంగా పెరగటం ప్రారంభమైంది. విఆర్ పురం వద్ద శుక్రవారం సాయంత్రానికి పెరుగుతున్న వరద ఉధృతి 13.60 మీటర్లకు చేరుకొని ప్రవహిస్తుంది. అదేవిధంగా మండలానికి ఎగువున భద్రాచలం వద్ద పెరుగుతున్న వరద ఉధృతి శుక్రవారం సాయంత్రానికి 37 అడుగుల వరకు చేరుకొని ప్రవహిస్తుంది, పెరుగుతున్న వరద ఉధృతి భద్రాచలం వద్ద 40 అడుగుల వరకు చేరుకుంటుందని పలువురు విశ్లేషకులు అంచనాను తెలుపుతున్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరి 43 అడుగులు కాగా, ఇప్పుడు 40 అడుగులు వరకు వచ్చి నెమ్మదిగా పెరుగుతుందని తెలుపుతున్నారు. అలాగే మండలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక 16.74 మీటర్లు ఉండగా 15 మీటర్లు వరకు వచ్చి నెమ్మదిగా పెరుగుతుందని అని పలువురు అంచనాను వ్యక్తం చేస్తున్నారు. పెరుగుతున్న గోదావరి వరదలను చూసి మండల ప్రజలు భయం గుప్పెట్లో మగ్గుతున్నారు. గోదావరి వరదలు సంభవిస్తే ఉన్న ఇళ్లను వదిలి ఎత్తైన అటవీ ప్రదేశాల్లో తాత్కాలిక పునరావాసాలు ఏర్పాటు చేసుకొని, యావత్తు కుటుంబాలు చాలిచాలని ఆగుడి సేలలో కరెంటు లేక దోమకాటుతో నరకం చూడాల్సిన పరిస్థితి వస్తుందని లోతట్టు గ్రామాల ప్రజలు భయం గుప్పిట్లో మగ్గుతున్నారు. ఇదిలా ఉండగా వరదలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం మొత్తం సమాయత్తం అయింది. ఇప్పటికే మూడునెలల సరిపడా బియ్యంను చౌక దుకాణాల వద్దకు, రేఖపల్లి గుడాంలోకి తొలిఉంచారు. అలాగే వరద పునరావాస కేంద్రాల వద్ద నిర్వాసిత ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సుబ్రంచెపించి, బ్లీచింగ్ చల్లించి సిద్ధం చేయించారు. అదేవిధంగా వడ్డిగూడెం కాలనీ, ధర్మతాళ్లగూడెం, శ్రీరామగిరి, సీతంపేట, జీడిగుప్ప, ఇసునూరు, పోచవరం తదితర లోతట్టు గ్రామాల ప్రజలు ముందస్తుగా వరద పునరావాస కేంద్రాల్లో తాత్కాలిక గుడిసెలను నిర్మించుకొని, ఎప్పుడు వరద వస్తె అప్పుడు వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నారు. కొందరు వరద ఉధృతి కి భయపడి తమ విలువైన సామానులను ముందుగానే పునరావాసానికి తరలిస్తున్నారు. 37 అడుగులకు వరద ఉధృతి పెరిగితే రామవరం-రామవరంపాడు మధ్య, తుస్తివారిగూడెం టు అడవి వెంకన్నగూడెం గ్రామాల మధ్య, చింతరేగుపల్లి టు కన్నయ్యగూడెం గ్రామాల మధ్య రహదారులను గోదావరి వరద నీటిలో మునిగే ప్రమాదం ఉంది. అదేవిధంగా వరద ఉధృతి శ్రీరామగిరి సమీపంలో 43 అడుగుల చేరుకుంటే అక్కడ రోడ్డు బ్లాక్ అవటంతో శ్రీరామగిరి, చొక్కనపల్లి, కొత్తూరు, కల్తనూరును గ్రామాలకు మండల కేంద్రానికి రాకపోకలు స్తంభిస్తాయి. అలాగే గోదావరి వరద మరింత పెరిగి 45 అడుగులకు చేరుకుంటే సోకులేరు వాగు కారణంగా చింతూరు మండలం రోడ్డు దిగ్బంధం, ముకునూరు, నరసింగపేట, తిమ్మిరిగూడెం, ఎ.జి.కోడేరు, ఉలుమూరు, మల్లెతోటకు వెళ్లే రోడ్డు మార్గం నిలిచిపోతుంది, పోచవరం సమీపంలో రోడ్డు పైకి వరదనీరు చేరుకొని దీని ప్రభావంతో పోచవరం, తుమ్మిలేరు, కొండేపూడి, కొల్లూరు, గొందూరు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటాయి, వడ్డిగూడెం, రాజుపేట గ్రామాలు కూడా జలదిగ్బంధం అవుతాయి. పొంగి ప్రవహిస్తున్న వరద ఉధృతి శాంతించి గోదావరి తగ్గుముఖం పట్టాలని లోతట్టు గ్రామాల ప్రజలు తమ ఇష్టదైవాలను ప్రార్థిస్తున్నారు.

## డెంగ్యూ వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి డాక్టర్ సిహెచ్ సూమ

ప్రజాభూమి, కామవరపుకోట



డెంగ్యూ వ్యాధి రాకుండా గ్రామాలలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తడికలపూడి పీహెచ్ డాక్టర్ సిహెచ్ సుమ అన్నారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో పి హెచ్ సి నందు ఈనెల జాతీయ డెంగ్యూ మహోత్సవం తడికలపూడి పీహెచ్ సీ నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. డెంగ్యూ వ్యాధి రాకుండా అందరూ కూడా నివారణ చర్యలు తీసుకోవాలని మన ఇంటి ఆవరణలో చుట్టుపక్కల డ్రైనేజీల్లో మురుగునూరు నిల్వ ఉండకుండా పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకుంటూ, మనం త్రాగి పడేసే కొబ్బరి బొండాలు, డిస్పాచ్ గ్లాసులు,ప్లాస్టిక్ కవర్లలో మన ఇంటి ఆవరణ చుట్టు ఏమైనా నీటి నిల్వలు ఉంటే వాటిని పారబోసి మురికి నీటి నిలువలు ఉంచకుండా ఎప్పటికప్పుడు బీసింగ్ పౌడర్ ఫినాయిల్ వాడుతూ ఉండాలి అన్నారు. నీటి నిలువలలో దోమలు ఏర్పడకుండా అవి గుడ్లు ఉత్పత్తి చేయకుండా మన పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలి. దోమలు ఏర్పడటం వల్ల అవి నీటిపై గుడ్లను పెట్టి సంతానం ఉత్పత్తి చేసి డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులను మనకు వ్యాప్తి చేస్తాయి. రాబోయేది వర్షాకాలం ఎక్కువగా మురుగునీటి నిలువలు ఉంటాయి కాబట్టి డెంగ్యూ మలేరియా విష జ్వరాలు వచ్చే అవకాశం ఉంది.కాబట్టి ముందస్తుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలి ఎవరికైనా డెంగ్యూ మలేరియా వంటి విష జరాలు వస్తే దగ్గరలో ఉన్న పీ హెచ్ సి వద్దకు వెళ్లి వైద్యం చేపించుకోవాలి. ఈ కార్యక్రమం పై అవగాహన గ్రామంలోని ప్రజలకు తెలిసే విధంగా తడికలపూడి పి హెచ్ సి వద్ద నుంచి జాతీయ డెంగ్యూ మహోత్సవం బ్యానర్లు పట్టుకుని గ్రామంలోని ప్రతి సెంటర్లో ర్యాలీగా తిరుగుతూ గ్రామంలోని ప్రజలకు తెలిసే విధంగా వారికి అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తడికలపూడి పీ హెచ్ సి ఆఫీసర్ డాక్టర్ సిహెచ్ సుమ, చింతలపూడి ఎస్ ఈ ఓ ప్రసాద్ శ్రీనివాస్ పీహెచ్సీ సిబ్బంది ఏ ఎం ఎం ఎస్ ఆశ వర్కులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీలోనికి జనసేన నాయకులు వలసలు ఎర్ర జెండా వదల లేక వెళుతున్నామని నాయకులు ఆవేదన

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జనసేన పార్టీ కోసం ఇల్లు ఒళ్ళు కూడా గుల్ల చేసుకొని ఇంతకాలం నెట్టుకొచ్చామని నేడు జనసేన పార్టీలో ఆదరణ కరువై విధానాలకు ఇసుకు చెంది అదే ఎర్ర రంగు కండువా అయిన సిపిఎం పార్టీలోకి జనసేన నాయకులు వలస వెళ్తున్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టిన దగ్గర నుండి ఆటో పోర్టుకు నిలబడి పార్టీని బ్రతికించుకున్నామని జనసేన నాయకులు వాపోయారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, సామాన్యులకు నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో తమ మాటకు విలువ లేకుండా పోయిందని, తెల్లకాలర్లు వేసుకుని వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ నిజమైన జన సైనికులను ఇబ్బంది పెడుతున్నారని వాపోతున్నారు. రోజురోజుకు జనసేన ఆగడాలు మితిమీరి పోయాయని, అధినాయకత్వాన్ని తోసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఇప్పటివరకు ఎర్ర కండువాలు వేసుకొని తిరిగిన మాకు వేరే మార్గం లేక కండువా మార్చలేక నిబద్ధత కలిగిన సిపిఎం పార్టీకి చేరువ అవుతున్నారు. జీలుగుమిల్లి మండలం లోని పి అంకుల్ పాలెం గ్రామంలో గల జనసేన పార్టీకి చెందిన నాయకులు సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకత్వంలో రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కండువాలు కప్పించుకున్నారు. రూపా సత్యనారాయణ, శాఖమూడి సాయి, రాఘవ రాజు శ్యాంప్రసాద్, మేకల అహరోలు, కొండపల్లి అంజి, పండు రాములు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమక్షంలో కండువలు కప్పించుకున్నారు. రాష్ట్ర నేతలు మంతెన సీతారాం, అశోకు, జిల్లా కార్యదర్శి ఏ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు మోడీ నాగమణి, నేతలు తెల్లం రామకృష్ణ, తెల్లం దుర్గారావు, ఎం జీవరత్నం, ఎర్రం శెట్టి నాగేంద్ర, ధర్మల రమేష్, పల్లంట్ల మంగరాజు, కారిం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి ఆషాడ మాస బోనాలు సమర్పణ

ప్రజాభూమి, బుట్టాయగూడెం



మండలం లోని రెడ్డిగణపవరం పంచాయితీ బండార్లగూడెంలో అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు ఆషాఢమాస బోనాలను శుక్రవారం సమర్పించారు. పలువురు మహిళలు తలపై బోనాలను ఎత్తుకుని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అన్ని అలయాలను దర్శించుకుంటూ, అమ్మవారి ఆలయాన్ని చేరి. అమ్మవారికి ఆషాఢ బోనాలు సమర్పించారు. వర్షాలు బాగా కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థిస్తూ, ఆషాడమాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం సంప్రదాయంగా వస్తుంది.

## సేఫ్టీ హెూంగార్డు చొరవతో గాయపడిన మహిళకు వేగంగా చికిత్స - ప్రాణాపాయంలో నుంచి బయటపడిన బాధితురాలు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు మండలం సోమవరపాడు బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళకు గాయాలైన ఘటన చోటుచేసుకుంది.సోమవరపాడు గ్రామానికి చెందిన ఎం. గీత తన ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సమయంలో తడిసిన రోడ్డుపై స్కిడ్ కావడం వల్ల స్కూటీ అదుపు తప్పి పడిపోయారు.ఈ ప్రమాదాన్ని అక్కడే రోడ్ సేఫ్టీ పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ హెూంగార్డు నాగరాజు గమనించి, తమ చాక చక్యంతో వెంటనే స్పందించారు.గాయపడిన మహిళను సమీపంలోని రోడ్ సేఫ్టీ వాహనంలో చేర్పించి, ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తక్షణమే తరలించడం జరిగింది.తద్వారా బాధితురాలికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవడమే కాక, ఆమె కుటుంబ సభ్యులకు కూడా వెంటనే సమాచారం అందజేయడం జరిగింది. ప్రస్తుతం బాధితురాలికి చికిత్స కొనసాగుతోంది మరియు ప్రమాదం నుంచి ఆమె ప్రాణాపాయాన్ని తప్పించుకున్నారని వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా పోలీసు శాఖ రోడ్ సేఫ్టీ హెూంగార్డు నాగరాజు స్పందనను అభినందించారు

## మహిళా సాధికారతతో సుపరిపాలన సాధ్యం - శిక్షణ తరగతులు

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.ఏలూరు



జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం నందు గత మూడు రోజులుగా నిర్వహించిన "మహిళా సాధికారతతో సుపరిపాలన సాధ్యం" అనే శిక్షణ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు మరియు జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళల పాత్ర గ్రామీణ పరిపాలనలో కీలకమని, ప్రజా ప్రతినిధులందరూ సామాజిక న్యాయం, సమానత్వం లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శిక్షణలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్థానిక పరిపాలనలో తమ సామర్థ్యాన్ని పెంచుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమం మహిళల సాధికారత, జెండర్ సమానత్వం, ప్రజాపాలన వంటి అంశాలపై అవగాహన పెంపొందించే దిశగా విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీహరి,దెందులూరు జడ్పీటీసీ నిట్టా. లీలా నవకాంతం, పెదపాడు ఎంపీపీ రత్నకుమారి, పాల్గొన్నారు

## పెరుగుతున్న గోదావరి నీటమట్టం..అధికారులను అప్రమత్తం చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..

**ఎప్పటికప్పుడు పరిస్థితిని ఫోన్లో జిల్లా యంత్రాంగంతో సమీక్షిస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



గోదావరి ఎగువన మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో క్రమంగా పెరుగుతున్న వరద ఉధృతి నేపథ్యంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను అప్రమత్తం చేశారు. గోదావరి నదికి నీటిమట్టం మరింత పెరుగుతున్న నేపథ్యంలో నిర్వాసితుల పునరావాస కేంద్రాలకు తరలించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో వరద ఉధృతి పెరుగుతున్న దృష్ట్యా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితిని ఫోన్లో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంతో సమీక్షిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎంపీ సూచించారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. నది పరివాహక ప్రాంతాల వైపు ప్రజలు ఎవరు వెళ్లకుండా నిరంతరం గస్తీ ఉండేలా ప్రత్యేకంగా సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల కనీస అవసరాలు అయినా తాగునీరు, మందులు వంటివి అందుబాటులో ఉంచాలని ఎంపీ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, అధికారుల సూచనలు పాటించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

## ఆర్ అండ్ ఆర్ భూముల కవులు డబ్బులు ఎవరికి జమవుతున్నాయి

**కనీసం 10 కోట్ల రూపాయలు నిధులు ఏమయ్యాయి**
**ఆర్ అండ్ ఆర్ భూములు ఎవరూ చేయకూడదని ప్రకటనకే పరిమితం**
**ఆ నిధులు తేల్చవలసింది కలెక్టర్ శాసనసభ్యులులే**

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రైతులకు ఇచ్చిన వేలాది ఎకరాలలో మిగులు భూములను అక్రమంగా కవులు తీసుకు కోట్లాది రూపాయలు నిధులు మళ్ళిస్తున్న పట్టి పట్టినట్లు వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు బాధ్యతని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు జీలిగిమిల్లి మండలము, బుట్టాయి గూడెం మండలం ఇతర గ్రామాలలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు భూమికి భూమి, ఈ ప్రాంతంలో సర్వే చేసి, ఎల్ టి ఆర్ భూములను, వివాదం కలిగిన భూములను, ప్రభుత్వ భూములను కొనుగోలు చేసి, గిరిజనులు పోట్టుకొట్టారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 10 కోట్ల రూపాయలు నిధులు చేతులు మారినట్లు తెలుస్తుంది . ఆ నిధులను బయటకు తీయవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో గురువారం ఆ రాష్ట్ర నాయకులు బి బలరాము, రాష్ట్ర నేతలు మంతెన సీతారామ, అశోకు, ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు మోడీ నాగమణి, నేతలు తెల్లం రామకృష్ణ, పెళ్ళాం దుర్గారావు, ఎం జీవరత్నం, ఎర్రంశెట్టి నాగేంద్ర, ధర్మల రమేష్, పల్లంట్ల మంగరాజు, కారేం భాస్కరరావు, బృందం జీలుగుమిల్లి మండలంలోని తాటాకులగూడెం పంచాయతీ, పి నారాయణపురం పంచాయతీ భూములలో పర్యటన చేసి కార్యకర్తలను చైతన్యపరిచారు. వందలాది ఎకరాలు బినామీలు ద్వారా ఇతరులకు ఇచ్చి డబ్బు సంపాదిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. వీటన్నిటి పైన రాష్ట్ర నాయకత్వంలో ఒక నిర్ణయం తీసుకున్నామని, పార్టీ ముందుకు వెళ్తుందని అన్నారు. ఎల్టిఆర్ భూములలో జెండాలు పాతమని చెప్పారు. జెండాలు పాతిన ప్రతి భూమిని కూడా స్వాధీనం చేసుకుంటామని, వీటి పైన కూడా కోర్టు పరిధిలోకి తీసుకొని వచ్చి తగు పరిష్కారం చేస్తామన్నారు. గత సంవత్సర కాలం నుండి ఇంత జరుగుతున్న జిల్లా కలెక్టర్ గాని, ఐటీడీఏ పరిధిలో ఉన్నటువంటి అధికారులు కానీ, స్థానిక శాసనసభ్యులుగాని స్పందించకపోవడం విచారికరమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో అధికారులే దొంగ దొంగ అనే పరిస్థితి నెలకొందని ఆయన విచారణ వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఏజెన్సీ ప్రాంతంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి గిరిజనుడుకు భూములు పంచే బాధ్యత తీసుకుంటామని అన్నారు. అప్పటి వరకు తమ పోరాటం నిరంతరం సాగుతుందని అన్నారు. సిపిఎం పార్టీ బృందం వెంట జీలుగుమిల్లి మండలంలోని గ్రామాలలోని సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు, బుట్టాయిగూడెం మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జెండాలు పాతిపెట్టారు.

## గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు ప్రత్యేక కార్యచరణ ద్వారా తనిఖీలు

**ఏలూరు రైల్వే స్టేషన్ లో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో రైలు లో తనిఖీలు నిర్వహించిన ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు.**

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా దిశానిర్దేశంలో, ఈగల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఆదేశాలను అనుసరిస్తూ గంజాయి అక్రమ రవాణా నివారణ కొరకు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పలు రైలులలో తనిఖీలు నిర్వహించిన పోలీసు అధికారులు.ఈ క్రమంలో, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో ఒరిస్సా వైపు నుంచి వస్తున్న రైళ్లలో ప్రత్యేక తనిఖీలను ఏలూరు జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించినారు.ఈ తనిఖీలను ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు స్వయంగా పాల్గొన్నారు.యువతపై ఏవైనా అనుమానాస్పద వ్యక్తుల ప్రభావం లేకుండా చూడటంతోపాటు, మాదక ద్రవ్యాలు, నిషేధిత వస్తువుల రవాణాపై కూడా పూర్తి నిఘా కొనసాగింది.ఈ తనిఖీల్లో ఏలూరు సి ఆర్పీ ఎస్ఐ సైమన్, ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్ర, ఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది పాల్గొని సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, విద్యా సంస్థల పరిసరాలలో యువతకు భద్రత కల్పించడం, వారి భవిష్యత్తును రక్షించడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఏదైనా అనుమానాస్పద చట్ట విరుద్ధ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 1972 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## ముంచుకొస్తున్న గోదావరి వరద. అప్రమత్తం అవుతున్న అధికార యంత్రాంగం.

ప్రజాభూమి, వేలేరుపాడు



గోదావరి వరద గంట గంటకు పెరుగుతూ వస్తుండడంతో పరివాహక గ్రామాల ప్రజలు ఒకంత ఆందోళనలకు గురవుతున్నారు. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి వరద నెమ్మదిగా పెరుగుతూ వస్తుండడంతో, వేలేరుపాడు మండలంలోని ఎద్దు వాగు వంతెన పైకి వరద నీరు చేరింది .దీనితో ఎద్దు వాగు అవతల గల సుమారు 20 గ్రాముల ప్రజలకు రవాణా సౌకర్యం బంద్ అయింది. వీరందరికీ మండల కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయి అక్కడి నుంచి వీరు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి రావాలంటే అక్కడ పడవ దాటి రావాల్సిన పరిస్థితి నెలకొంది. ఎవరైనా అత్యవసర పనిమీద వరదలో దిగి దాటే ప్రయత్నం చేస్తే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయింది. వారికి యుద్ధ ప్రాతిపదికన అక్కడ ఓ పడవను ఏర్పాటు చేయాల్సి ఉంది. తాసిల్దార్ డి వి సత్యనారాయణ ఇప్పటికే పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఏ గ్రామం అయితే వరదల వలన ఇబ్బంది పడుతుందో వారంతా తక్షణం తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అత్యవసర ఫోన్ నెంబర్కు ఫోన్ చేయాలని ఆ ప్రకటనలో కోరడం జరిగింది. ప్రస్తుతం పెరుగుతున్న వరద ఇదేవిధంగా కొనసాగితే శనివారం నాటికి మరెన్నో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం కనిపిస్తుంది.

## ఉధ్యాన పంటలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..

ప్రజా భూమి, కామవరపుకోట



ఉద్యాన శాఖ ద్వారా అమలు చేయుచున్న వివిధ పదకములు రైతు సేవ కేంద్రాల ద్వారా ప్రతి రైతుకు చేరాలని జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కామవరపుకోట మండలంలో తడికలపూడి గ్రామంలోఉద్యాన పంటలను జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ , కొబ్బరి తోటలలో సాగు చేస్తున్న బహుళ మరియు అంతర పంట విధానాన్ని, ఉద్యాన యాంత్రీకరణలో ఉడ్ చిప్పర్, చాప్ కట్టర్ పనితీరును పరిశీలించారు. గ్రామ ఉద్యాన సహాయకులకు ప్రతి ఒక్కరు 1 లేదా 2 మోడల్ ఫార్మ్స్ మరియు ఉద్యాన అధికారులు ప్రతి ఒక్కరు 2 లేదా 3 మోడల్ ఫార్మ్స్ ను ఏర్పాటు చేయాలనీ దీని ద్వారా రైతులకు సంవత్సరం పొడవునా ఆదాయం వస్తుందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నెల తేమ పరిరక్షణ పద్ధతులను పాటించాలని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ సామాజిక ప్రకృతి వ్యవసాయం (ఏపీసీన్ఫ్) వారితో సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా ఉద్యాన అధికారి ఎస్.రామ్మోహన్, ఉద్యాన సహాయ సంచాలకులు, మండల ఉద్యాన అధికారులు, గ్రామ ఉద్యాన సహాయకులు ,ఉద్యాన రైతులు హాజరయ్యారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్న దెందు లూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ – కొప్పాక – అంకన్న గూడెం లాకుల వద్ద నుంచి పోలవరం రైట్ మెన్ కెనాల్ నీటిని రైతుల సాగునీటి ప్రయోజనార్థం శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా పూజలు చేసి విడుదల చేశారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ"కొప్పాక అంకన్న గూడెం మధ్య ఉన్నటువంటి స్లూయిజ్ నుండి తొలిసారిగా ఈ ఏడాదికి కావలసినటువంటి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు శాశ్వతంగా వాటర్ ఇస్తున్నాం అని, రాబోయే రోజుల్లో కూడా పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రబీ కి కూడా నీళ్ళిస్తా అని , తద్వారా 365 రోజులు నీటి కొదువ లేకుండా చేయటానికి రైతులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఇరిగేషన్ శాఖ మంత్రి రామానాయుడు కి ప్రత్యేకంగా రైతాంగం తరపున నియోజకవర్గం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని దెందులూరు ఎమ్మెల్యే తెలిపారు.

## జర్నలిస్టు పైన జరుగుతున్న దాడులను అరికట్టాలి

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఇటీవల కాలంలో వరుసగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటువంటి దాడులను అరికట్టాలని , దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ కు వినతి పత్రం అందించిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ.. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు ఏపీడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు...

## కొణిదెల వెంకటరావు శ్రీమతి అంజనాదేవి జనసేవా సంఘం అధ్యక్షులు కరణం సూరిబాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో కొణిదెల వెంకటరావు శ్రీమతి అంజనాదేవి జనసేవా సంఘం అధ్యక్షుడు కరణం సూరిబాబు అధ్యక్షతన పట్టణంలో చిరు వ్యాపారాలు అనగా తోపుడు బండ్లు పై పండ్లు కూరగాయలు ఇతరత వ్యాపారాలు చేస్తూ ఎండకు వానకు భరిస్తూ ఉంటున్న వారికి తన వంతు సాయంగా వ్యాపారానికి ఉపయోగపడేలా పెద్ద గొడుగులను మరియు తలకు క్యాప్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొణిదెల వెంకటరావు శ్రీమతి అంజనాదేవి జనసేవా సంఘం అధ్యక్షులు కరణం సూరిబాబు మాట్లాడుతూ తను చేస్తున్న వ్యాపారంలో తనకు వస్తున్న ఆదాయంతో సగం ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇది దేనిని ఆశించి కాదని సేవా దృక్పథంతో మాత్రమే అని పిఠాపురంలో ఉన్న నాలాగే ఎంతోమంది చిరు వ్యాపారులు ఉన్నారని వారిని అందరిని గుర్తించి సుమారు 50 పెద్ద గొడుగులు, క్యాప్లు, చిన్న గొడుగులు అందించడం జరిగిందని,అలాగే చిరు వ్యాపారులకు తన వంతు సాయం అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందని తన తర్వాత తన కుమారులు ఈ సేవలు కొనసాగిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమము మార్కెట్లో మొదలుకొని కోటగుమ్మం సెంటర్, ఉప్పాడ బస్టాండ్,పాదగయ, చిత్రాడ బ్రిడ్జి వద్ద ఇతరత్ర ప్రదేశాలలో చిరు వ్యాపారస్తులకు అందివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోకొణిదెల వెంకటరావు శ్రీమతి అంజనాదేవి జనసేవా సంఘం అధ్యక్షులు కరణం సూరిబాబు,ఉప అధ్యక్షులు బొజ్జ రాంప్రసాద్,జనసేన నాయకులు పాల్గొన్నారు.

## నమ్మిన బంటుకు శ్రీ మొహిద్దిన్ భాష నిలయం ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం వర్గం నియోజకవర్గం రధాలపేట నందు పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా సద్గురువర్యులు అయిన పీఠాధిపతి మొహిద్దిన్ భాష గురువర్యులకు ఆ నాటి కాలంలో పెద్దపాటి ధర్మరాజు జీవితాంతం నమ్మిన బంటుగా సేవలు అందించిన కారణం మేరకు దానికి కృతజ్ఞతగా డాక్టర్ ఉమర్ ఆలీషా గురువర్యులు పెదపాటి ధర్మరాజు కుమారుడైన రత్నారాజుకు తన గృహం సరిగా లేదని గుర్తించి సుమారు రెండు సెట్లు స్థలంలో నూతన గృహాన్ని నిర్మించి ఇవ్వడం జరిగింది. ఈ గృహప్రవేశానికి డాక్టర్ ఉమర్ ఆలీషా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ తమ తండ్రి అయిన పీఠాధిపతి మొహిద్దిన్ భాష గురువర్యులు ఎంతో సేవలందించిన పెద్దపాటి ధర్మరాజు మేము రుణపడి ఉంటామని ఈ గృహాన్ని నిర్మించి ఇవ్వడం జరిగిందని అన్నారు. సుమారు ఈ గృహ నిర్మాణానికి ఎనిమిది లక్షలు అయ్యిందని, పెద్దపాటి ధర్మరాజు కుమారుడు రత్నరాజుకు గృహస్తులు చేయాలని ఉద్దేశంతో ఈ నిర్మాణం చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమర్ ఆలీషా సోదరులు అహమ్మద్ ఆలీషా,హుస్సేన్ షా, దాసరి శ్రీనివాస్,రీటైర్డ్ ఐ. ఎ.ఎస్.కే.ఈశ్వర్ ప్రసాద్,రిటైర్డ్ ప్రొఫెసర్ జె.ఎన్.టి.యు హైదరాబాద్,పెద్దపాటి ధర్మరాజు కుటుంబ సభ్యులు ఉమర్ ఆలీషా ఆశ్రమ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం, డెంగ్యూ మాసోత్సవాలు పై ర్యాలీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.




రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలో డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ మరియు డెంగ్యూ మాసోత్సవాలు పై ర్యాలీ నిర్వహించారు. దీనిలోని భాగంగా కుటుంబ నియంత్రణలో ట్యూబక్టమి ఆడవాళ్ళు చేయించాలి, మగవారు వేసేక్టమి చేయించాలి, అలాగే భాల్య వివాహాలు చేయరాదు వివాహ వయసు అమ్మాయి కు 21సంవత్సరాలు అబ్బాయి కు 25 సంవత్సరంలు ఉండాలి, బిడ్డకు బిడ్డకు ఎడమ (దూరం) ఉండాలి అని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పంటించాలి ఆరోగ్యం మే మహా భాగ్యం నిల్వ వున్న నీళ్లు దోమల కు పుట్టినిల్లు కూలర్, ప్రేజు, కొబ్బరి బొండాలు, పుల కుండీలు వేస్ట్ వస్తువులు బోర్లించి పెట్టాలి దోమల మందు పిచకారి లోన బయట చేయించాలని, దోమ తెరలు వాడండి అని మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ భద్రకాళి, హెచ్ వి సీత, హెచ్ ఏ లు శ్రీనివాస్, సత్యనారాయణ, రాత్తయ్య, సతీష్, ఎంఎల్హెచ్పి లు పవన్ మంగ, అనూష, ఏ ఎన్ ఎం లు చంద్రమ్మ, బూబామ్మ, శ్రీవిద్య, భీమమ్మ, పార్వతి, అనూష, పార్వతి, ఆశలు పాల్గొన్నారు.

## ఎస్పీ ఆదేశాల ప్రకారం స్కూల్ బస్సులు ఫిట్నెస్తనిఖీ ఇన్సూరెన్స్ వెరిఫికేషన్ చేస్తున్న సి ఎ శ్రీనివాస్







ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురంలోఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలనుసారం, కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పటేల్ దేవరాజ్ మనిష్ ఐపీఎస్ ఉత్తరం ప్రకారం, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మరియు పిఠాపురం టౌన్ ఎస్ఐ వారి సిబ్బందితో పిఠాపురం టౌన్ లోని స్కూల్స్ /కాలేజె యాజమాన్యంకు సంబంధించిన బస్సులను, ఆటోలను మరియు ఇతర వాహనాలను యొక్క ఫిట్నెస్, ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను వాటికి ఉండవలసిన డాక్యుమెంట్స్ అన్నిటిని కూడా తనిఖీ చేయడమైనది. అదేవిధంగా వాటిని నడిపే డ్రైవర్ల యొక్క డ్రైవింగ్ లైసెన్సులు తనిఖీ చేసి డ్రైవర్లకు సేఫ్టీ డ్రైవింగ్ గురించి, స్టూడెంట్స్ ను ఎక్కించుకునేటప్పుడు మరియు దించేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారు ట్రాఫిక్ కి అంతరాయం కలిగించకుండా మరియు తగిన జాగ్రత్తలతో కు, జవాహనాలు నడపాలని తెలియపరచడమైనది.

## చింతలూరు నూకాలమ్మ ఆలయానికి కుమారబాబు భారీ విరాళం రాజగోపురానికి రూ.5.50 లక్షలు

ప్రజా భూమి ఆలమూరు



ఆలమూరు మండలం చింతలూరు నూకాలమ్మ ఆలయానికి మండపేటకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, తెలుగుదేశం నాయకులు వంక సాయికుమార్ బాబు భారీ విరాళాన్ని అందజేశారు. ఆషాడ పౌర్ణమి సందర్భంగా గురువారం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న రాజగోపురాల నిర్మాణ పనుల నిమిత్తం రూ.5.50 లక్షలను విరాళంగా అందజేశారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నిమిత్తం ఈ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లంరాజు రామకృష్ణమూర్తి, వైట్ల గంగరాజు, గన్ని వెంకట్రావు,గన్ని సూరిబాబు , బొబ్బా ఏసుప్రభాకర్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం పట్టణ అభివృద్ధిలో భాగంగా రహదారుల నిర్మాణం పై అభ్యంతరాలను వెల్లడి చేయండి

### చైర్ పర్సన్ అలమంటే సత్యవతి చలమయ్య ఏలేశ్వరం పట్టణ అభివృద్ధి లో భాగంగా మాస్టర్ ప్లాన్ సమావేశం.





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం నగర ప ం చా య తీ అభివృద్ధిలో భాగంగా రహదారులు నిర్మాణం పై అభ్యంతరాలను తెలుసుకునేందుకు చైర్పర్సన్ అలమండ సత్యవతి చర్మయ్య అధ్యక్షతన శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పట్టణ ప్రణాళిక అధికారి సత్యనారాయణ రాజు ముఖ్య అతిథిగా విచ్చేచేసి సమావేశంలో ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను ప్రజల అభిప్రాయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 ఆర్థిక సంవత్సరం నుంచి 2046 సంవత్సరం వరకు బేసుడు డ్రాఫ్ట్ ప్లాన్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా మండల పరిధిలోని తిరుమలి, లింగంపర్తి, సి.రాయవరం ఏలేశ్వరం మున్సిపాలిటీలో విలీనం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. దీనికిగాను రోడ్ల నిర్మాణం ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత రైతులు ప్రజలు తమకు తెలియపరచాలని కోరారు. రానున్న పది సంవత్సరాలలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. రోడ్ల విస్తరణలో ఆయా భూములకు సంబంధించిన రైతుల నుండి అభ్యంతరాలు ఉంటే కార్యాలయం పని వేళల్లో వచ్చి అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ డి సమావేశానికి ప్రజాప్రతినిధులు శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్ బాబు, ఎం.నాగేశ్వరరావు,నగర్ కమిషనర్ ఎం. సత్యనారాయణ, సహాయ ప్లానింగ్ అధికారి కృష్ణారావు జూనియర్ ప్లానింగ్ అధికారి శివరామకృష్ణ టౌన్ ప్లానింగ్ అధికారి జెడి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకని వైభవంగా నిర్వహించాం...

### డిపో కార్యదర్శి యుబిఎం కుమార్.

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.





ఏలేశ్వరం ఆర్టీసీ డిపో కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఎంప్లాయిస్ యూనియన్ పనిచేస్తుందని డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ శుక్రవారం పిలుపునిచ్చారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక యూనియన్ కార్యాలయం ఆవరణలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ అధ్యక్షతన బి నాని బాబు, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఆర్ కృష్ణ ఆధ్వర్యంలో 80 మంది కార్మికులతో ఈ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ మాట్లాడుతూ 1952 సంవత్సరంలో జులై 11న కార్మిక సంఘంగా 215 మంది తో రిజిస్ట్రేషన్ చేసి ఈ సంఘం గా ఏర్పడిందన్నారు. యూనియన్ మొదటి అధ్యక్షులు సయ్యద్ ఖాసీమ్ అని, గతం లో కార్మికులు 20 రోజులు పని చేస్తేనే గానీ ఒక్క రోజు వీక్లీ ఆఫ్ వచ్చేది కాదని ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం వల్ల వారానికి ఒక రోజు ఆఫ్ సాధించామన్నారు. ఎంప్లాయిస్ యూనియన్ పోరాటం వల్ల రోజుకి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించామన్నారు. ఆర్టీసీ కార్మికులకు మొట్టమొదటి వేతన సవరణ ఒప్పందాన్ని చేసిన ఘనతకూడా ఈ యూనియన్ దేనని చెప్పారు. 1983 సంవత్సరంలో యూనియన్ ఆధ్వర్యంలో 16 రోజుల సమ్మె చేశామని ఇది యూనియన్ చరిత్రలోనే ఒక మైలు రాయి అన్నారు. ప్రభుత్వం మొండిగా వేతనాలు పెంచకపోయిన ప్రివిలేజ్, బస్సు పాసులు, క్యాజువల్ వర్కర్లను, రెగ్యులర్ చేయించడం, సమాన పనికి సమాన వేతనం, యాక్సిడెంట్లు జరిగినప్పుడు డ్రైవర్లు కోర్టులో వాదించుకోవడానికి ఆర్థిక సహాయము, డ్రైవర్లకు ఇతర రక్షణలు లభించిన అగ్రిమెంట్లు కూడా ఇదే సంవత్సరంలో మేనేజ్మెంట్ చేత అంగీకరింప చేయడం జరిగిందన్నారు. 1967 లోనే తొలి ఐక్య ఉద్యమాన్ని ఆర్టీసీలో నిర్వహించి ఐక్య ఉద్యమం సారధిగా పేరు గడించడం జరిగినది. 2001 లో సంస్థ మనుగడ కోసం 24 రోజులు సమ్మె చేశామని 2015లో 8 రోజులు సమ్మె చేసి 43 శాతం పే స్కేలు సాధించిన ఘనత కూడా ఎంప్లాయిస్ యూనియన్ దేనని అన్నారు. 2013 2014 ఎన్ క్యాష్మెంట్ ఎనిమిది శాతం వడ్డీతో ఇప్పించిన ఘనత కూడా తమదేనని తెలిపారు. 2013 పే స్కేలు, ఏరియర్లు ను కూడా ఒక రూపాయి నష్టపోకుండా ఇప్పించామని, 2017 వేతన సవరణ అప్పటి గుర్తింపు సంఘం చేయలేకపోతే 2018లో గుర్తింపులోకి వచ్చిన ఎంప్లాయిస్ యూనియన్ 25 శాతం ఫిట్మెంట్ చేయడం జరిగిందని, ఆర్టీసీలో 14 సార్లు వేతన సవరణ జరిగితే 9సార్లు చేసిందని, గత ఆరు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పదోన్నతులు కోసం 11వ పి ఆర్ సి లో 24 నెలలు పెండింగ్ ఏరియాలను గుర్తించామని డిపో కార్యదర్శి యువిఎం కుమార్ అన్నారు . ఈ కార్యక్రమంలో ఎన్ వి రావు, గంగ, జి ఎస్ నారాయణ, ఎల్ వి ఎస్ నారాయణ, విజయ, గ్యారేజీ చలం, ప్రసాదు, నల్ల శ్రీను, సిహెచ్ లోవరాజు,గంటా శ్రీను, బూరుగుపూడి రాజు, జక్కా శ్రీను, వీరవరం శ్రీను, ఎల్ వి ఎస్ నారాయణ, బి ఆర్ ఎల్ రావు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తాం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి గండేపల్లి.



గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందు కృషి చేస్తానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం గండేపల్లి గ్రామంలోని వెంకన్న బాబు గుడి వీధి, శెట్టిబలిజిపేట ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమ ఫలాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శెట్టిబలిజిపేట కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధాన సమస్య గ్రామంలోని చాలామంది ఇల్లు లేక ఇంటి స్థలాలు లేక అనేక ఇబ్బందుల్లో ఉన్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ నీరు పోయే వీలు లేక దుర్గంధ భరితంగా తయారైందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే ఒకే ఇంట్లో ఎక్కువ మంది ఉంటున్నామని ఇళ్ల స్థలాలు, హౌసింగ్ లోన్లు ఇప్పించాలని విన్నవించుకున్నారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే సమస్యలన్నీ పరిష్కరించేందుకే ఈ పర్యటనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు,ఎస్వీఎస్ అప్పలరాజ, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, కేతిన వెంకన్న చౌదరి, చాగంటి సత్యనారాయణమూర్తి, కంటిపూడి రామారావు, యి ప్పర్ల సురేష్, వెంపాటి రాజు, సుంకవిల్లి రమేష్, వెంపాటి సతీష్, చిటికెల కన్నబాబు, ఉప్పలపాటి సత్తిబాబు, ఆళ్ల సత్తిబాబు, పైలా వెంకన్న, లంజపల్లి రామకృష్ణ, చాగంటి కృష్ణమోహన్, బొల్లిన వేణుగోపాల్ చౌదరి, కంటిపూడి సతీష్, ముంగర విష్ణు, ముంగర సూర్యరావు, పోతుల బుల్లి దొర తదితరులు పాల్గొన్నారు.

## శంఖవరం లో సామాజిక కార్యకర్త మేకల కృష్ణ నిరాహార దీక్ష జూలై 21న ప్రారంభం.

### ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడిల లో అక్రమ మైనింగ్ వల్ల రహదారుల చిద్రంపై స్పందించిన సామాజిక కార్యకర్త.

### రాజకీయ నాయకులు పట్టించుకోరా...

### అవసరమైతే ప్రజల కోసం నా ప్రాణాన్నే అర్పిస్తాను...





ప్రజా భూమి శంఖవరం

ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి మండలాలలో దేశంలోనే అత్యంత విలువ కలిగిన ల్యాటరైట్, నల్ల కంకర ఖనిజాలు ఉన్నాయని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ శుక్రవారం అన్నారు. ఈ ప్రాంతాల నుండి ఆ ఖనిజాలను అధిక లోడులతో టిప్పర్లు ఈ మండలాలకు చెందిన గ్రామీణ ప్రాంత రోడ్లను నాశనం చేసుకుంటూ శిధిలావస్థకు చేరే విధంగా చేస్తున్నాయని ఆరోపించారు. ఆ విధంగా నాశనం చేసిన శిధిలావస్థలో ఉన్న రహదారులపై ద్విచక్ర వాహనదారులు ప్రజల ప్రయాణాలకు అడ్డంకిగా ఏర్పడడమే కాకుండా టిప్పర్లు లారీలు వెళ్లిన అనంతరం రహదారులలో దుమ్ము ధూళి ఎగిసిపడటంతో ప్రజలు ప్రయాణికుల ఆరోగ్యాలను పాడుచేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక కార్యకర్తగా తాను బాధ్యతతో వాటిని అడ్డుకునేందుకు నిరాహార దీక్షకు దిగుచున్నానని తెలిపారు. గత పాలకుల కాలంలో టిప్పర్లు అధిక

సంఖ్యలో అధిక లోడుతో వెళ్ళుచున్న తరుణంలో ప్రజలు ఆగ్రహావేశాలకు గురై, వాటిని అడ్డుకుంటే ప్రజలపై అక్రమ కేసులు బనాయించి, భయభ్రాంతులకు గురిచేసారని ఈ సందర్భంగా తెలిపారు. ఓటమి ప్రభుత్వం వచ్చి 13 నెలల్లో అంతా కంటే అధికంగా వందలాది టిప్పర్లు నిరంతరాయంగా తిరుగుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుచున్నాయని తీవ్ర స్వరంతో ఆరోపించారు.

ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న టిప్పర్లపై ప్రజాగ్రహం పెల్లుబుకుతుందని వెల్లడించారు. ఎస్. పైడిపాల ,రౌతులపూడి శంఖవరం గ్రామాల మీదుగా సుమారు 50 నుండి 60 టన్నులతో పరిమితికి మించి రవాణా సాగిస్తున్న టిప్పర్లకు ఎటువంటి అనుమతులు లేకుండా ఈ రహదారిపై తిరుగుచున్నాయన్నారు. ఈ కొత్త ప్రభుత్వం వల్ల ప్రజలకు ఈ మైనింగ్కి సంబంధించిన లాభం ఏంటని ప్రశ్నించారు.

అక్రమంగా ఆ ఖలిజ సంపదను టిప్పర్ల పై రవాణాను అడ్డుకోవాలంటే కత్తిపూడి రవాణాశాఖ అధికారికి పూర్తి బాధ్యత ఉంది కానీ ఆయన మెతక వైఖరి ఎందుకు అవలంభిస్తున్నారో అర్థం కావడం లేదు ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు, విద్యార్థులు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గతేడాదిగా వీటిపై మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారుల వరకు పిర్యాదులు, విన్నపాలు చేస్తూనే ఉన్నా, అయినప్పటికీ ఏ అధికారుల లో ఇంతవరకు ఎటువంటి చలనం లేకపోవడంతోనే తాను ఈ నెల 21 నుండి రిలే నిరాహార దీక్షకు దిగుచున్నానని తెలిపారు. అప్పటికీ స్పందన లేకపోతే ఈ నెల 25 నుండి తాను అమరణ దీక్షకు కూడా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. దీనిపై ఇప్పటికే అధికారులకు తెలియపరిచానని తన దీక్షకు ఇప్పటికే ప్రజల నుండి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు లభిస్తుందని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ వెల్లడించారు..







ప్రజాభూమి

రాజమహేంద్రవరం

## దోమలు, డ్రైనేజి సమస్యలకు కారణమైన ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి....

### జిల్లా కలెక్టర్, కమిషనర్( ఎఫ్ ఎ సి ) పి.ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం.

రాజమహేంద్రవరం నగరంలో ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్, కమిషనర్( ఎఫ్ ఎ సి ) పి.ప్రశాంతి శుక్రవారం సూచించారు. ప్రస్తుతం చాలా చోట్ల నివాసాల మధ్యలో ఏళ్ల తరబడి ఖాళీ స్థలాలు అపరిశుభ్రంగా, పిచ్చి మొక్కలతో తీవ్ర అసౌకర్యంగా ఉన్నాయన్నారు. ఫలితంగా దోమలు, వ్యాధికారక క్రిమి కీటకాలు, పాములు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అలా ఉన్న ఖాళీ స్థలాల వారికి ఇప్పటికే పలు ఫిర్యాదులు కూడా అందాయన్నారు. దీంతో నగరంలో స్వచ్ఛతను కాపాడేందుకు వార్డు సచివాలయాల వారీగా స్థల యజమానులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. ఇళ్ల మధ్యలోని ఖాళీ స్థలాల్లో కంపలు చెట్లు మొలిచి అపరిశుభ్రంగా ఉంటే నోటీసులు జారీ చేస్తున్నట్లు వివరించారు. స్పందించని యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. కనుక ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.

## బూత్ లెవెల్ అధికారులకు బిఎల్ఓ ట్రైనింగ్

ప్రజాభూమి,కాజులూరు.



భారత ఎన్నికల కమీషన్ ఆదేశాలు మేరకు బూత్ లెవెల్ అధికారులకు బి ఎల్ ఓ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం ఇందులో భాగంగా రామచంద్రపురం నియోజక వర్గంలోని కాజులూరు మండలంలో గల బి ఎల్ ఓలకు ఈ ఉదయం 09:00 గంటలకు , కాజులూరు ఎంపీడీవో కార్యాలయంలో ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో కాజులూరు మండల తహశీల్దార్, ఠాగూర్ ,డిప్యూటీ తహశీల్దార్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, మరియు ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా నియోజక వర్గంలో ఓటర్లకు అవగాహన కల్పించు అంశాలుతోపాటు కొత్త ఓటర్ల నమోదు మరియు డెత్ ఓటర్ల తొలగింపు, ఓటర్ల నమోదులో తప్పులు సవరించుట మరియు ఎలక్షన్ సంబంధిత అంశములపై బి ఎల్ ఓ లకు పరీక్షలు నిర్వహించి వారికి ప్రశంశా పత్రాలు తహశీల్దార్ ఠాగూర్ చేతులు మీదుగా అందజేసారు.

## అభివృద్దే లక్ష్యం గా పనిచేస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి అమలాపురం

అభివృద్దే లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావువ అన్నారు.అల్లవరం మండలం, సామంతకుర్రు గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటింటికి అభివృద్దికి తోడ్పడిన పనులను వివరిస్తు కరపత్రాలు అంద జేసారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు , రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, వేగిరాజు వెంకటరాజు, అల్లవరం %ణజ% చైర్మన్ దాట్ల గోపిరాజు, పచ్చిమాల ఏడుకొండలు, యాళ్ళ కాసుబాబు,కాకిలేటి సూరిబాబు మరియు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలకు దిసా దసా నిర్దేశం

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం నియోజకవర్గం లోనిఉప్పలగుప్తం అల్లవరం మండలాలలి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులకు శుక్రవారం అమలాపురం లో పార్టీ ని బలోపేతం చేసేందుకు చేపట్టవలసిన కార్య చరణ ప్రణాళికపై శిక్షణ ఇచ్చారు. మాజీ మంత్రి వర్యులు ప్రస్తుత అమలాపురం పార్లమెంటు ఇంచార్జ్ పినిపే విశ్వరూప్ నివాసం వద్ద అమలాపురం నియోజకవర్గ ఇంచార్జి డా:పినిపే శ్రీకాంత్ అధ్యక్షతన 13 వ తేదీ న జరగబోవు బాబు షూరీటి - మోసం గ్యారంటీకార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని గ్రామ కమిటీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసి గ్రామాలు బలోపేతం చేసేందుకు సూచనలు చేసారు. ఈ సమావేశానికి నియోజక వర్గంలోని పార్టీ నాయకులు అనుబంద శాఖల నాయకులు పాల్గొన్నారు .

## ఐ వి ఆర్ ఎస్ ఫిర్యాదు - ఆర్ ఎస్ కె - 1 లో రైతులతో ముఖాముఖి లో కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి నల్లజర్ల




నల్లజర్ల రైతు సేవా కేంద్రము 1 పరిధిలో పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా లో జాప్యం పై ఐ వి ఆర్ ఎస్ లో చేసిన ఫిర్యాదు నేపధ్యంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం నల్లజర్ల ఆర్ ఎస్ కె - 1 ను జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి రైతులతో మాట్లాడుతూ , ప్రభుత్వం ప్రజలకి అందుతున్న సేవలు అందించే క్రమంలో జవాబుదారీతనం , పారదర్శక విషయంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం జరుగుతోందనీ తెలిపారు. అందులో భాగంగా ఐ వి ఆర్ ఎస్ ద్వారా నల్లజర్ల రైతు సేవా కేంద్రం నుంచి విత్తనాలు సరఫరా చేసే విధానం పై ఆరోపణలు చెయ్యడం జరిగిందని తెలిపారు. వాటి యొక్క వాస్తవికత తెలుసుకునేందుకు క్షేత్ర స్థాయిలో ఫిర్యాదు చేసిన వారి నుంచి వివరాలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు వొచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి నెలలో సరఫరా చెయ్యవలసి ఉన్న పచ్చి రొట్ట విత్తనాలు అయిన జీలుగ, జనుము, పిల్లి పెసర మే నెలలో సరఫరా చెయ్యడం , సబ్సిడీ పెంపు పై ఫిర్యాదు చేసినట్లు కలెక్టర్ కు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా అందచేస్తున్న సేవలు పట్ల రైతులు హర్షం వ్యక్తం చెయ్యడం గమనార్హం.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు , ఆర్ ఎస్ కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మధ్యవర్తిత్వ శిక్షణ ఒక న్యాయ పద్ధతిలో సామరస్యానికి దారి చూపే సదుద్దేశ్య కార్యక్రమం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



శుక్రవారం సాయంత్రం 86 మంది న్యాయవాదులు శిక్షణకు హాజరై, అనంతరం మధ్యవర్తిత్వ విధానంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ జిల్లా కోర్టు ఆవరణ నుంచి గోకవరం బస్టాండ్ వరకు సాగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, ఇది కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, సహనశీలత, పరస్పర గౌరవం, ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. న్యాయవాదులు, శిక్షణార్థులు 'మధ్యవర్తిత్వం వివాద పరిష్కారానికి శాంతియుత మార్గం' అనే నినాదాలతో ప్రజలకు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డి ఎల్ ఎస్ ఏ) కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు, శిక్షకులు, న్యాయ సేవా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరం కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారికి చేయించుకున్నవారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం లింగ నిర్ధారణ నిషేధత చట్టం - 1994 అమలుపై జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అధారిటీ సలహాకమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ గర్భస్థ శిశువును కాపాడా ల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు వైద్య ఆరోగ్య శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ, రెవిన్యూ, పోలీస్, అధికారులు సమ న్వయంతో పనిచేసి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం పటిష్ట అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టా లన్నారు. పీసి పీఎన్ డిటి చట్టం అమలుతీరు, స్కానిం గ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రె న్యూవల్, డెకాయ్ ఆపరే షన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్ జి వోల ప్రతినిధుల సమన్వయంతో సంబందిత అధికారులు ముమ్మరం చే యాలన్నారు..జిల్లాలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమని నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానిం గ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చట్ట ప్రకారం కఠిన చర్య లు తప్పవని హెచ్చరిం చారు. సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమేనని దేనిలోనూ తక్కువ కాద న్నారు. పుట్ట బోయేది ఆడ శిశువు అని తెలియగానే కొన్ని సంద ర్భాల్లో భ్రూణ హత్యలు, గర్భస్రావానికి సిద్ధపడు తున్నారని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లింగ ఎంపిక నిషేధ చట్టం తీసుకువచ్చి కట్టుదిట్టమైన చర్యలు గైకొనడం జరుగు తుందన్నారు. డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించి విచారణ చేసి, రుజువైతే ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేసి, జరిమానాలు శిక్షలు విధించాలన్నారు గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లి ష్మెంట్ యాక్టుపై సమీక్షిం చారు లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమన్నారు పుట్టబోయేది ఆడబిడ్డ, మగబిడ్డ అని తెలియజే యకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించు కున్న వారు శిక్షార్హుల న్నారు జిల్లాలో భ్రూణ హత్యలు ఆపేద్దాం ఆడపిల్లలను రక్షించు కుందాం అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించాల న్నారు మూడు కొత్త అల్ట్రా స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ లకు రెండు కేంద్రాల రెన్యువల్ కు మూడు అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల ఆధునీకరణకు ఒక కేంద్రం మూసివేతకు కమిటీ సభ్యులు అనుమతితో జిల్లా కలెక్టర్ ఆమోదముద్ర వేశారు. ఈ కార్యక్రమంలో డిఎం%డ%హెచ్వో ఎం దుర్గా రావు దొర, అదనపు డిఎం హెచ్ ఓ, భరత లక్ష్మి అదనపు జిల్లా ఎస్పీ ప్రసాద్, డి ఐ ఓ సత్య నారాయణ ఐ సి డి ఎస్ పి డి శాంత కుమారి, డి ఐ పి ఆర్ ఓ సిహెచ్ శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సొమ్ము స్వాహా చేసిన గౌతమ్ మహిళా శక్తి సంఘం ప్రెసిడెంట్ పై చర్యలు తీసుకోవాలి

### గ్రూపుసభ్యులు డిమాండ్

ప్రజాభూమి అమలాపురం

అంబేద్కర్ కోనసీమ జిల్లా లో డ్వాక్రా సంఘాల లో జరుగుతున్న భాగోతం లు ఒక్కొక్కటి వెలుగు లోకి వస్తున్నాయి. ఇటీవల ఇద్దరు వి ఓలను సస్పెండ్ చేసిన సంఘటన చల్లారక ముందే మరో సంఘటన వెలుగులోకి వచ్చింది. అమలాపురం సమీపంలో వన్నె చింతలపూడి గ్రామానికి చెందిన గౌతమ్ మహిళా శక్తి సంఘం గ్రూప్ సభ్యులు అప్పు పొదుపు కట్టమని ప్రశిడెంట్ పరమట శారద ఇచ్చినటువంటి డబ్బులు సుమారు ఒకలక్ష 76వేల రూపాయలు కట్టకుండా స్వాహా చేసినట్టు వాటిని చెల్లించమని అడిగితే మీకు దిక్కున కాడ చెప్పుకోండి కట్టేది లేదని మొండిగా సమాదానం ఇచ్చినట్టు గ్రూపు మహిళలకు తెలిపారు. గ్రూపు ప్రశిడెంట్ తిరగబడటంతో గతి లేని స్దితిలో శుక్రవారం ఎస్బిఐ మేనేజర్ మరియు అమలాపురం తాలూకా స్టేషన్ ఎస్ఐలకు ఫిర్యాదు చేయడంతో అవినీతి భాగోతం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా గ్రూపు మహిళలు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం సమనసఎస్బిఐ బ్యాంకులో తొమ్మిది మంది సభ్యులు గాను ఒక్కొక్కరికి 65 వేల రూపాయలు రుణం మంజూరు చేశారని వాటిని సభ్యులంతా ప్రతినెల అప్పు 2000 రూపాయలు పొదుపు 100 రూపాయలు చొప్పున కడుతున్నారని కొందరు సభ్యులు రెండు మూడు నెలలకుఒకసారి కట్టేవారని ఆ సొమ్ములు ప్రెసిడెంటు అయిన పరమట శారద కి చెల్లించడం జరిగిందని ఆమె బ్యాంకులో జమ చేయకుండా వ్యక్తిగత అవసరాలకు వాడుకుందని వారు తెలిపారు. పుస్తకాలు చూపించమని అడిగినా చూపించకుండా తాత్సారం చేసేందని దీంతో గ్రూప్ సభ్యులంతా బ్యాంకుకు వెళ్లి చెక్ చేయించగా 2024 అక్టోబర్ నెలలో సుమారు 1లక్ష 76 వేల రూపాయలు బ్యాంకులో జమ చేయలేదని తేలిందని వాటిని చెల్లించాలని 2024 అక్టోబర్ నుండి కోరుతున్న ప్పటికీ చెల్లించకుండా మహిళలపై దుర్భాష లాడేద న్నారు. సందర్భంగావారు వాపోయారు వన్నే చింతలపూడిగ్రామ సర్పంచ్ సమక్షంలో పలుమార్లు తగువు పెట్టినప్పటికీ కట్టకుండా గ్రూపు సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు వాపోయారు సభ్యులు కట్టినటువంటి అప్పు వివరాలు పరిశీలించగా సుమారు 1, 76 వేల రూపాయలు వాడుకున్నట్టు నిర్ధారణలో తేలిందని గ్రామ సర్పంచ్ సమక్షంలో పలుమార్లు తగు పెట్టగా లక్ష రూపాయలు చెల్లించిందని 2024 అక్టోబర్ నాటి నుండి బ్యాంకు వడ్డీతో సహా అప్పు చెల్లిస్తానని గ్రూపు సభ్యులకు భార్యాభర్తలిద్దరూ పరమట శారద బాలరాజు రాతపూర్వకంగా రాసి ఇచ్చారని కానీ నేటికీ చెల్లించకుండా అడుగుతున్న మహిళలపై దుర్భాషలాడి మీకు దిక్కున కాడ చెప్పుకోండి అని అనడంతో సంవత్సరం కాలం ఎదురుచూసి ఆమే పై బ్యాంక్ మేనేజర్ మరియు తాలూకా ఎస్ఐ కు ఫిర్యాదు చేశామని తమకు న్యాయం చేయాలని మరమట శారద వల్ల మొత్తం గ్రూపు సభ్యులందరూ నష్టపోయామని పోలీసులు బ్యాంకు వారు కలగజేసుకొని తగు న్యాయం చేయాలని వారు ఫిర్యాదు లో కోరినట్టు గ్రూపు సెక్రటరీ బిరుదుగంటి వెంకాయమ్మ గ్రూపు సభ్యులు కారెంసత్యవతి పరమట రామలక్ష్మి చుట్టుగుళ్ళ కనకదుర్గ చుట్టుగుళ్ళ మరియమ్మ వివరించారు.

## జగన్నాథగిరి పిఎసిఎస్ చైర్మన్గా కొండమూరి బాధ్యతలు. :పలువురు కూటమి నేతలు హాజరు

### విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తా: చైర్మన్ కొండమూరి.

ప్రజాభూమి,కాజులూరు.





రామచంద్రపురం నియోజకవర్గ కాజులూరు మండల జగన్నాదగిరి పిఎసిఎస్ చైర్మన్గా టీ .మామిడాడ గ్రామానికి చెందిన జనసేన యువ నాయకులు కొండమూరి సత్యనారాయణ శుక్రవారం జగన్నాధపురం గ్రామంలో గల సొసైటీ కార్యాలయం నందు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నియోజకవర్గానికి చెందిన పలువురు కూటమి చెందిన పార్టీ శ్రేణులు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశీస్సులతో పాటు నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ప్రోద్బలంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ఆశీస్సులతో తాను ఈరోజు జగన్నాథగిరి పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని నూతనంగా చైర్మన్ పదవి చేపట్టిన సత్యనారాయణ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే తాను ఇతనివాహంలో బాధ్యతగా వ్యవహరిస్తూ సొసైటీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా సత్యనారాయణ పేర్కొన్నారు.ఇదిలా ఉండగా వీరబోయిన వెంకట్రావు, నల్ల శ్రీ వసంత హరిణి లు సొసైటీ పర్సల్గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కొప్పన లక్ష్మి ,గొల్లపల్లి సింహాద్రి రావు, మండల జనసేన యూత్ అధ్యక్షులు కూనపు రెడ్డి శివకృష్ణ,కొమ్మిరెడ్డి సురేష్ , డీసీ అధ్యక్షులు లఖాని కృష్ణ చైతన్య, కోలా వీరభద్రరావు (స్వామినాయుడు) పోలిశెట్టి సతీష్ , యాళ్ళ సుబ్రహ్మణ్యం,కొండమూరు రమేష్ కొండమూరు వీరభద్రరావు సుబ్రహ్మణ్యం కె. విష్ణుమూర్తి కట్టా రామకృష్ణ ,పెంకె అప్పన్న , యాళ్ళ సత్తిబాబు ,సలాది సీతారామయ్య, పైడికొండల స్వామి నాయుడు, యాళ్ళ చంద్రశేఖర్, కోటికలపూడి దొరబాబు ,ఎం.వీరవెంకట సత్యనారాయణ ,పైడికొండల రాజు, దవలూరి రమేష్ , పిఎసిఎస్ కార్యదర్శి కొండమూరి నరేష్, పలువురు కోటముకు చెందిన నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు డిగ్రీతో పాటు స్కిల్ నేర్చుకోవాలి. ప్రిన్సిపల్ రామకృష్ణ.

ప్రజాభూమి,రామచంద్రపురం.



విద్యార్థులు డిగ్రీతోపాటు స్కిల్ నేర్చుకుని కుటుంబ, సామాజిక విశాఖపట్నం అవగాహన పెంపొందించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారంప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రామక్రిష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో భారత దేశం జనాభా పెరుగుదల వలన నిరోగ్యదత పెరుగుతుందని, నేటి యువత డిగ్రీతో పాటు,స్కిల్నేర్చుకోవాలని,కుటుంబ జీవితం, సామాజిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,లింగ వివక్షత లేకుండా ఉండాలి మరియు వివాహం చేసేటప్పుడు వయస్సును చూసుకోవాలని సమావేశంలో తెలియజేశారు.ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ బి.రవికుమార్ గారు భారత దేశం జనాభాలో మొదటి స్థానంలో ఉందని ,అదేవిధంగా యువత కూడా మనదగ్గరే ఉన్నారని,ఉపాధి అవకాశాలు కోసం కావలసిన నైపుణ్యాలు అభివృద్ధి చే స్ ం కో వా ల ని తెలియజేశారు.బి. ఏ. విద్యార్థులు నవ్య,భవానీ ఇద్దరూ కూడా పెరుగుతున్న జనాభా వల్ల కలిగే లాభాలు, నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తె లి య ం జే శా ర ం . ఈ కార్యక్రమంను పురస్కరించుకుని విద్యార్థులు పోస్టర్ ప్రజెంట్ చేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ యువతలో పట్టుదల పని పట్ల నిబద్ధత,సహనం,విషయాలపట్ల అవగాహన ఉన్నప్పుడు మాత్రమే ఈ పోటీ ప్రపంచలో నెగ్గుకురాగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ సుదర్శన్, డా.రమణ,డా.లక్ష్మీ జనాభా దినోత్సవం కోసం ఉపన్యాసం ఇచ్చారు.ఇతర అధ్యాపకులు ,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జూలై 14 తేది నుండి నన్నయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

### వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో జూలై 14 తేది నుండి 19 తేది వరకు "క్వాంటం టెక్నాలజీస్ ఆపర్చునిటీస్ అండ్ త్రెట్స్" అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారని శుక్రవారం వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలిపారు. విశ్వ విద్యాలయంలో దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేశారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసిటిఇ) ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ (ఏ టి ఏ ఎల్) నుండి ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించడానికి అనుమతి లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా డాక్టర్ వి పెర్సిస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ గా డాక్టర్ జి. కీర్తి మరిట వ్యవహరిస్తారని తెలిపారు. ఎఫ్ డి పి ప్రోగ్రాం వక్తలుగా ఐ.సి.ఎ.ఆర్. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ ఫర్ కమర్షియల్ అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. హెచ్. రవిశంకర్, ఐబీఎం క్వాంటమ్ ఎడ్యుకేటర్, సీఈవో అనుతంత్ర బెంగళూరు డా. జయకుమార్ వైద్యశంకర్, ఎన్ ఐ టి ఆంధ్రప్రదేశ్ డా. కార్తీక్ శేషాద్రి, ఎన్ఐటి వరంగల్ డా. సంజయ కుమార్ పాండా, ఐఐఐటి ధార్వాడ్ కర్ణాటక డాక్టర్ అశ్వత్ బాబు హెచ్, అనుతంత్ర ప్రైవేట్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బెంగళూరు డా. సత్యప్రకాష్ పళనియప్పన్, డిపార్ట్మెంట్ ఆఫ్ సిఎస్ఇ ఎంఎన్ఐటి జైపూర్ డా. పిల్లి ఇమ్మాన్యుయేల్ శుభకర్ హాజరై క్వాంటం టెక్నాలజీ పై ఉపన్యాసం ఇస్తారని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్న అభ్యర్థులంతా కార్యక్రమానికి హాజరై చక్కని అకాడమిక్ వాతావరణం లో క్వాంటం టెక్నాలజీ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

## ప్రత్యేక అలంకారంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఆషాడమాశ పర్వదినాన కృష్ణపక్ష పాడ్యమి తిది రోజున శుక్రవారం వాసవి మాత గోరింటాకు అలంకారంలో హక్కులకు దర్శనం ఇస్తున్నది ఉదయం తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. తదుపరి వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి కుంకుమార్చన, హారతి, తీర్థ ప్రసాదం వినియోగం కలదు. గ్రామ ప్రజలు మరియు వాసవి మాత భక్తులు ప్రతి ఒక్కరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆశీర్వాదంతీసుకున్నారు అని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సోమిశెట్టి మనోహర్ బాబు తెలిపారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించిన మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



విద్యార్థులకు విద్యాసామాగ్రి అందించిన ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి శుక్రవారం కాశినాయన మండలం నరసాపురం ఎలిమెంటరీ స్కూల్లో 60 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి కష్టపడి బాగా చదివి మంచి ప్రయోజకులు కావాలని పుట్టిన ఊరికి తల్లిదండ్రులకి అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని పాఠశాల యాజమాన్యం శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మామిడి, ఉసిరి, గానుగ చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రామారావు, హెచ్ఎం ఆర్. బాలయ్య, ఉపాధ్యాయులు టి. ప్రసాద్, యం. హనుమేష్, సుబ్రహ్మణ్యం, శ్రీధర్, సురే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణం

ప్రజాభూమి పులివెందుల(లింగాల)



లింగాల మండలంలోని కామసముద్రం పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీలలో భాగంగా ఎంపీపీ ఎస్ కోమన్నూతల పాఠశాలకు బదిలీ అయిన ఉపాధ్యాయుడు మహేశ్వర్ రెడ్డి ని కామసముద్రం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు బుధవారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆయన చేసిన సేవలు కొనియా డారు. బదిలీ పొందిన ఉపాధ్యాయుడు మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలోని విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని కష్టపడి చదవాలని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని తెలిపారు.

## యువత చేతిలో దేశాభివృద్ధి

ప్రజాభూమి, పులివెందుల




యువత చేతిలో దేశాభివృద్ధి ఉందని, ఏ దేశ జనాభా అభివృద్ధి ఆ దేశ అభివృద్ధికి ఆటంకం కాకూడదని ప్రముఖ చరిత్రకారుడు ,ప్రభుత్వ కళాశాల వేంపల్లి చరిత్ర అధ్యాపకుడు బాలకొండ గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్స వాన్ని పురస్కరించుకొని రాజనీతి శాస్త్ర శాఖ తమ కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్న గంగాధర్ మాట్లాడుతూ జనాభా అభివృ ద్ధి ఒకరకంగా లాభాలు ఉన్నప్పటికీ అనేక కోణాల్లో దానిని నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ జనాభా నియంత్ర ణ ద్వారా దేశ అభివృద్ధి సత్వరంగా జరుగుతుం దని భావించారు.ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడు తూ జనాభా నియంత్రణకు ప్రభుత్వము ప్రజలు తీసుకోవలసిన అనేక విషయాలను వివరించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో మొక్కలు నాటి మొక్కలు విశిష్టత గురించి విద్యార్థినిలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ అధికారిని డాక్టర్ విజయలక్ష్మి, కళాశాల ప్రభుత్వ పాలనా శాస్త్రం అధ్యాపకురాలు హేమ, లిఖిత, మస్తాన్ బీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి సప్త శనివారాల వ్రతాలు మొదలు

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం లో వెలసిన శ్రీ శ్రీ శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్త శనివారాల వ్రతాలు మొదలవుతున్నాయని ఆలయ అర్చకులు హరి ప్రసాద్ శర్మ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వస్తి శ్రీ చాంద్రమనేనా శ్రీ విస్వవాసు నామ సంవత్సరం విదియ తిథి శనివారం సింహాద్రిపురం కొలువైన శ్రీ శ్రీ శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర ఆలయంలో సప్త శని వారాల వ్రతంలు మొదలు అవుతున్నాయి కావున కార్యక్రమం లో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందుకోవాలని అన్నారు.సప్త శని వారాలు పాల్గొన దలచిన భక్తులు ఆలయ అర్చకునికి కానీ ఆలయ కమిటీ కి లేదా మీడియా ఇంచార్జి యాగంటి బాలకృష్ణ (అంగడి) ను సంప్రదిం చాలని తెలిపారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాల ప్రభావం - చంద్రబాబు తోనే అభివృద్ధి సాధ్యం

### - టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ఆదేశాల మేరకు శుక్రవారం చింతలమడుగు పల్లె లో టిడిపి యువ నాయకులు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నాడని కొనియాడారు. ఏడాది సుపరి పాలనలో భాగంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు చెప్పిన విధంగా పింఛన్లు పెంచి వారికి ఆసరాగా నిలిచారని, నెలలో ఒకటో తేదీ రాగానే ఒక పండుగ వాతావరణం లా పింఛన్ల కార్యక్రమం మొదలవుతోందన్నారు. తల్లికి వందనం పథకం లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అంత మందికి తల్లికి వందనం పథకం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని అన్నారు. దీంతో ప్రతి విద్యార్థి చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే రాష్ట్రంలో రేషన్ కార్డు ఉన్న మహిళలందరికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సరఫరా చేయడంతో రాష్ట్రంలోని మహిళందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు నీరాజనం పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాంజనేయులు, హరికుమార్ రెడ్డి, కంతూరి వెంకటేష్, నంభూరి సుదర్శన్, ఆకుల సురేష్, నాగిరెడ్డి, వెంకట రమణయ్య, గణేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరం ప్రాణాంతకం దీనిని ప్రారంభ దశలోనే గుర్తించాలి

### డాక్టర్ హీరేంద్రసింగ్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సుబ్బరాయుడు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండలం మంటపం పల్లి పెన్నా ప్రాథమికోన్నత పాఠశాల యందు డాక్టర్ హీరేంద్రసింగ్ మరియు సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ మాసోత్సవాలు జరపడం జరిగినది ఈ కార్యక్రమంలో ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం ప్రాణాంతకమని దీనిని ప్రారంభ దశలో లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకుంటే నయమవుతుందని అక్కడ విద్యార్థి విద్యార్థులకు చెప్పడం జరిగినది ఈ డెంగ్యూ దోమ ఏడిస్ ఈజిప్టై అను ఆడ దోమ కుట్టడం వలన ఈ డెంగ్యూ జ్వరం వస్తుందని దీనిని పులి దోమ అని కూడా అంటారని ఈ దోమ కుడితే విపరీతమైన జ్వరము తలనొప్పి ఒళ్ళు నొప్పులు నడుము నొప్పి కొన్నిసార్లు వాంతులు ఇలాంటి లక్షణాలు ఉంటాయని ఇలాంటి లక్షణాలు కనబడగానే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు వెళ్లి చికిత్స చేయించుకోవాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఈ దోమల బారి నుండి మనము మనల్ని రక్షించుకోవచ్చని అక్కడ పిల్లలకు ఆరోగ్య సలహాలు ఇచ్చారు అలాగే ఈరోజు ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ హీరేంద్రసింగ్ మాట్లాడుతూ జనాభా పెరుగుదల వలన కలిగే ఆర్థిక వనరుల నష్టాల గురించి పిల్లలకు ఉపాధ్యాయులకు వివరించడం జరిగినది ఆడపిల్లలకు సరైన వయసులో వివాహం చేయాలని ఆడపిల్ల మానసికంగా మరియు ఆరోగ్యంగా ఉన్నప్పుడే తల్లి కావాలి అప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, బాల్య వివా హాలు చట్టరీత్యా నేరమని అలా ప్రోత్సహించిన తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారని కనుక ఆడపిల్లలకు సరైన వయసులో వివాహం చేయాలని అప్పుడే ఆడపిల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా మంచి ఆరోగ్యకరమైన బిడ్డను జన్మనిస్తుందని అక్కడివారికి వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రాథమికోన్నత పాఠశాల కన్వీనర్ రామయ్య సూపర్వైజర్ లక్ష్మీనరసమ భాస్కర్ రెడ్డి ఏఎన్ఎం సరోజమ్మ హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య ఆశా వర్కర్లు అధ్యాపకులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ,కార్మికులకు ఇంటి పట్టాలు ,ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలి

### ఏఐటీయూసి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్ ,సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మస్తాన్ సీపీఐ మండల కార్యదర్శి రవి కుమార్ లు మాట్లాడుతూ స్థానిక రంగసముద్రం పంచాయతీ పార్క్ ఆవరణములో సుబ్బు అధ్యక్షతన ఆటో కార్మికుల సమావేశం జరిగింది. కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 నాటికి ప్రతి ఆటో కార్మికునికి పదివేల రూపాయలు ఇస్తామన్నా వాగ్దానాన్ని మళ్లీ వాయిదా వేయకుండా ఆటో కార్మికులకు ఇవ్వాలని కోరారు.ఆటో డ్రైవర్స్ మోటారు వాహనాలకు పోలీస్, రవాణా శాఖ అధికారులు ఇస్తున్న ఇ-చలానాల, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులపై, కక్ష సాధింపుగా జి.ఓ.నెం. 21ని రద్దు చేయాలని, ఆటో డ్రైవర్స్ మోటారు వాహన డ్రైవర్లకు ప్రభుత్వం సొంత గూడు కోసం, స్థలాలు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జిల్లాలో రోడ్లు గుంతలను బాగు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ప్రతి ఆటో కార్మికుడు 22, 23 24 బద్వేల్ లో జరుగు జిల్లా మహాసభలకు ప్రతి ఆటో కార్మికులు రావాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ మండల అధ్యక్షుడు కార్యదర్శులు సఫా , పేరయ్య కేశవ ,ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ ఖాదర్, చంద్ర, గౌరవ అధ్యక్షులు ఈశ్వరయ్య,ప్రభాకర్ యూనియన్ నాయకులు,నర్సింలు, వెంకటేశ్వర్లు, గురప్ప, లాజరు, గోపన్న, పిరయ్య, రామయ్య, , దిలీప్, రామ్మోహన్, దిలీప్, పీరావల్లి, ఖాసిం, అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొన్నారు.



## సౌమ్యనాథ స్వామి సన్నిధి లో చమర్తి, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజా భూమి ఒంటిమిట్ట:

నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం నాడు శ్రీ సౌమ్య నాద స్వామి కళ్యాణం సందర్భంగా స్వామి వారి కి టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు పట్టు వస్త్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట నందలూరు మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, టిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, గంట గోపి, మామిడి శెట్టి రమేష్, జ్యోతి శివ, గంగాధర్,పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## అంగరంగ వైభవంగా శ్రీశ్రీశ్రీ భవానీ మస్తాన్ స్వామి పీర్ల గ్రామోత్సవం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో మొహరం పండుగను మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. దశాబ్దాల చరిత్ర కలిగిన భవానీ మస్తాన్ స్వామి పీర్ల పండుగను ప్రతి ఏటా కుల మతాలకు అతీతం గా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందు లో భాగంగా భవానీ మస్తాన్ స్వామి పీర్లతో గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించా రు.చిన్న, పెద్ద, తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా పాల్గొన్నారు భక్తులు స్వామి వారికి వెండి గొడుగులు సమర్పించారు. డప్పు వాయిద్యా లు, సన్నాయి ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ప్రజలు చక్కెర చదివింపులు చదివించి స్వామివారి కటాక్షాన్ని పొందారు. శుక్ర వారం వేలాదిమంది ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పీర్ల పండుగ కార్యక్ర మాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో,క్రమశిక్షణతో, భక్తిశ్రద్ధలతో కార్యక్ర మాన్ని విజయవంతం చేసి పట్టణ ప్రజల మన్ననలు పొందటంలో సఫలీకృ తులయ్యారు.

## ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు- ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం

### - టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక కాపువీధిలోని ఇంటింటికీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం ఆ ప్రాంతంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ నవ్యాంధ్ర రూపకర్త సిఎం చంద్రబాబు ఒక విజనరీ కలిగిన నేత అని, ఆయన సారధ్యంలో రాష్ట్రం ప్రగతి బాటలో నడుస్తోందన్నారు. అలాగే గత ఎన్నికల్లో చెప్పిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం చంద్రబాబు [illegible] అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమాకుమార్, మహమ్మద్, జబిబుల్లా, వేణు గోపాల్ రెడ్డి తపాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు చంద్రబాబు తోనే సాధ్యం

### - రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

ప్రజాభూమి, వేంపల్లె



రాష్ట్రం లోని ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించడం ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలో చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం శ్రీరాంనగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు వివరిస్తూ వృద్ధులకు, వికలాంగులకు చెప్పిన విధంగా పింఛన్లు పెంచారని, తల్లికి వందనం పథకం లో భాగంగా ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అంతమందికి తల్లికి వందనం పథకం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేశారని తెలిపారు. మహిళలకు సంవత్సరానికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, రాష్ట్ర వ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, విద్య , వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నాడని మేదర రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి హామీ మేరకు విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన ధర్మవరం ఎమ్మార్వో సురేష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో పర్యటనలో భాగంగా వచ్చినప్పుడు నలుగురు విద్యార్థులు తమకు సైకిళ్ళు కావాలన్న అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధర్మవరం ఎమ్మార్వో సురేష్ బాబు కొత్తచెరువు వెళ్లి ఆ విద్యార్థుల యొక్క కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు తమకు నాలుగు సైకిళ్ళను (విలువ రూ. 30,000)ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.దీంతో కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, కలెక్టర్ కు కృతజ్ఞతలను తెలియజేశారు.



## ఆర్టీసీ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ఆర్టిసి జోనల్ సహాయ కార్యదర్శిశాస్త్రి సోమయాజుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం డిపో వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి జోనల్ సహాయ కార్యదర్శి శాస్త్రి మాట్లాడుతూ 1952 వ సంవత్సరం జూలై 11న ఆవిర్భవించిన ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ 74 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నుండి ప్రవేశపెట్టబోతున్న మహిళలకు ఉచిత ప్రయాణం పై సిబ్బంది కొరతగా ఉన్నందున వెంటనే 10,000 మంది డ్రైవరు కండక్టర్ల నియామకం చేపట్టాలని, సంస్థలోని ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని కోరినారు. జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ రావు మాట్లాడుతూ డిపోలో అక్రమ సస్పెండ్లు పెరిగాయని భవిష్యత్తులో వీటిపై కార్యాచరణ తయారు చేస్తామని.తెలిపినారు. జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్నాయుడు మాట్లాడుతూ గ్యారేజ్ ఉద్యోగులకు పని భారం పెరిగిందని రిక్రూట్మెంట్ జరగాలని తెలిపినారు. గ్యారేజీ కార్యదర్శి మోహన్ రావు మాట్లాడుతూ స్క్రాప్ అయి కాలం తీరిన బస్సులకు సంబంధంలేని మెకానికులకు పనిష్మెంట్లు ఎం ఎఫ్ ఇవ్వడం సరైన పద్ధతి కాదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, నాని, కోశాధికారి రెహమత్, అప్సర్, ఏడీసీ వెంకటేశ్వర్లు, లింగిశెట్టి వెంకటేశ్వర్లు, మాతయ్య, చిన్న భాష ల తో పాటుగా అత్యధిక మంది పాల్గొని జయప్రదం చేసినారు.

## జైల్లో ఉన్న వైసిపి కార్యకర్తలు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం అక్రమ కేసుల వల్ల జైల్లో ఉన్న కార్యకర్తలను కలసి,ధైర్యం చెప్పిన మాజి ఎమ్మెల్యే అన్నా.గత నెల 11వ తేదీన పొగాకు రైతులకు మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజి ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పొదిలి పట్టణనికి విచ్చేసిన సందర్భంగా అశేష జనవాహిని చూసి ఓర్వలేక,అన్యాయంగా అక్రమ కేసులు పెట్టి,దర్శి సబ్ జైల్లో ఉన్న కార్యకర్తలను పరామర్శించిధైర్యం చెప్పిన గిద్దలూరు మాజిశాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు

## ఓపెన్ చెస్ టోర్నమెంట్పోస్టర్ ను ఆవిష్కరించిన తుడా చైర్మన్

ప్రజా భూమి తిరుపతి



జులై 20 వ తేదీ ప్రపంచ చదరంగ దినోత్సవం సందర్భంగా, తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఎస్ వి మెడికల్ కాలేజీ నందు తిరుపతి ఓపెన్ చెస్ టోర్నమెంట్ జరగనున్నది.దీనికి సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం తుడా చైర్మన్, చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాలర్స్ దివాకర్ రెడ్డీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఓపెన్ చెస్ టోర్నమెంట్ నందు తిరుపతి జిల్లా కు చెందిన క్రీడాకారులు, విద్యార్థినీ విద్యార్థులు, అన్ని వయసుల స్త్రీ, పురుషులు పాల్గొనవచ్చునని తెలియజేశారు. విద్యార్థులు ప్రతిరోజు చెస్ ఆడడం వలన తెలివితేటలు పెరగతాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో చర్చించి త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చెస్ పై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ ప్రతినిధులు, బాలాజి చౌదరీ, శ్రీనివాస సూరి, వెంకట్,అనిల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

### ప్రొఫెసర్ జి వి సుబ్బారెడ్డి

ప్రజా భూమి, రామచంద్రపురం




విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జేఎన్ టీయూ – ఆయిల్ టెక్నాలజికల్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వి. సుబ్బారెడ్డి అన్నారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శు క్రవారం నిర్వహించిన 4వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా రేటిగుంటకు చెందిన మైథిలి లైఫ్ సైన్సెస్ మేనేజింగ్ డైరెక్టర్ గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ నైపుణ్యం ఉన్నవారికి రానున్న రోజుల్లో మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కణశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు. అనంతరం గ్రాడ్యుయేట్ విద్యార్థులకు బి ఫార్మసీ డిగ్రీ పట్టాలను ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, వివిధ విభాగాధిపతులు, డైరెక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, పరీక్షల నియంత్రణ అధికారి సతీష్ కుమార్, బోధన బోధ నేతల సిబ్బంది, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు.

## జిల్లా వైకాపా లీగల్ ఉపాధ్యక్షులుగా పసుపల సుధాకర్ రెడ్డి


ప్రజాభూమి,రామచంద్రాపురం



వైకాపా ఉమ్మడి చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షులుగా రామచంద్రపురం మండలం రేఖలచేను గ్రామానికి చెందిన పసపల సుధాకర్ రెడ్డి నియమిస్తూ వైకాపా కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది శుక్రవారం రామచంద్రపురంలో విలేకరులతో ఆయనమాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి లీగల్సేల్ ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి, వైకాపాచంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హర్షిత్ రెడ్డికి మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు అందరి సమన్వ యంతో పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేస్తాను అన్నారు కార్యకర్తలకు న్యాయ సలహాలు సందేహాలు ఎప్పటికప్పుడు నా ఫోన్ నెంబర్ 8500022622,..8500098855, సంప్రదిస్తే పార్టీ కొసం నాయకులు కార్యకర్తలకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు పాటూరు మధు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో షిరిడి సాయినాధుని రథోత్సవం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సాయినాధుని రథోత్సవం గురు పౌర్ణమి వేడుకలలో భాగముగా శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం, మార్కాపురం నందు చివరి రోజున బాబా రథోత్సవం కార్యక్రమం పట్టణ పురవీధులలో మేళతాళాలు, భక్తి గీతాలు, కోలాటల విన్యాసాలతో అంగరంగ వైభవముగా నిర్వహించడం జరిగినది, శాశ్వత ఉభయాదారులైన రామడుగు రమేష్, నాగ గోపి కుటుంభసభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించ్చినారు, మందిరం అధ్యక్షులు పేరం సత్య నారాయణ, కార్యదర్శి గోపాలుని హరి హర రావు, కోశాధికారి నాగరాజు కమిటీ సభ్యులు, మహిళ సంఘ సభ్యులు, యవజన సేవ సంఘ సభ్యులు సాయి భక్తులు కలిసి అత్యంత వైభవముగా కార్యక్రమం నిర్వహించ్చినారు

## ఏది గుడ్ టచ్ ఏది బ్యాడ్ టచ్ విద్యార్థులకు అవగాహన

### విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ.ఆర్. దామోదర్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు మార్కాపూర్ లోని కమల హై స్కూల్ నందు అవగాహన కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు పట్టణ ఎస్ఐ సైదుబాబు గ్రామీణ ఎస్ఐ అంకపరావు.స్కూల్ యజమాన్యం పాల్గొనటం జరిగింది.స్కూల్ లోని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, లైంగిక వేధింపులు, మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనార్థాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలపై మరియు డయల్ 100/112 సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ముఖ్యంగా.విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం మరియు స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు/మహిళలు/యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లలో సోషల్ మీడియా వినియోగిస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరణ ఇచ్చారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, వివిధ ఉన్నత శాఖల అధికారులంటూ ఫోన్ చేసి డబ్బులు వసూలు చేయడం వంటి ఇతర సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 ఫిర్యాదు చేసి తగిన వివరాలు తెలపాలి. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్య మరియు భవిష్యత్తు గురించి వివరించారు. వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఒకసారి డ్రగ్స్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని, విద్యార్థులు క్రమ శిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, రహదారులపై హెల్మెట్ మరియు సీటు బెల్ట్ ధరించడం, మైనర్ లు వాహనం నడపకూడదని తెలియచేసారు. ఏదైనా అత్యవసర సమయంలో పోలీసు వారి సహాయం పొందాలంటే అటువంటి సమయంలో సమీపంలోని పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ – 100/112 కు కాల్ చేయడం ద్వారా సత్వర సహాయం అందుతుందని తెలిపారు.

## ఆర్డీటీ సంస్థకు ప్రభుత్వాలు అన్ని విధాలా సహకరించాలి

### -సీఎంను కలుసుకోకుండా అడ్డుకోవడం తగదు

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదలకు అండగా ఉంటున్న ఆర్డీటీ సంస్థకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందించాలని మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ కోరారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో కొత్తచెరువు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును కలవకుండా అధికారులు అడ్డుకోవడం పై అభ్యంతర వ్యక్తం చేస్తూ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రికి విన్నవించేందుకు ఎం.ఎస్.ఎఫ్. ఆధ్వర్యంలో కొత్తచెరువుకు వెళితే అక్కడ పోలీసులు ఏమాత్రం సహకరించకుండా నిర్బంధించి అడ్డుకున్నారని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఆర్. డి .టి సంస్థ వెన్నుదన్నుగా ఉంటూ పేద వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. అయితే గత కొంతకాలంగా ఆ సంస్థకు విదేశీ నిధులు రాకుండా ఉన్నాయని, ఆ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకొని నిధులను వచ్చేలా చూడాలన్నారు. గత కొంతకాలంగా దళితులపై దాడులు అధికమయ్యాయిని, రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇవ్వబోతే అధికారులు పుట్టపర్తి విమానాశ్రయంలో నిర్బంధించడం హేయమైన చర్యగా ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు శాలువాలతో, బొకేలతో వత్తాసు పలికే నాయకులకే హత్తుకుంటారా, ప్రజాపాలనలో దళితులపై దాడులు అరికట్టాలని వినతులు ఇస్తే ఏమాత్రం పట్టించుకోరా అంటూ ప్రశ్నించారు. అధికారులు ఇలాంటి విధానాలను మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జై భీం పార్టీ నాయకులు నాగరాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు మంజు, రమేష్, హనుమంతు, మధు, నారాయణస్వామి, నాగరాజు, రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ధనాపురం పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పరిగి మండల పరిధిలోని ధనాపురం ఉన్నత పాఠశాలను శుక్రవారం రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదే విధంగా విద్యార్థులతో భోజనం రోజు బాగా ఉంటుందా, ఉపాధ్యాయులు పాఠాలను అర్థమ య్యేలా బోధిస్తున్నారా, ప్రభుత్వం అందించిన యూనిఫామ్ కిట్స్ అందరికీ అందాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి చెప్పినా స్పందించని విద్యాశాఖ అధికారులు....

### - హిందీ పండిట్ ను నియమించాలని మోకాళ్ళపై నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం తూముకుంట లో ఉన్న పాఠశాలలో హిందీ పండిట్ ను నియమించే విధంగా చర్యలు చేపట్టాలని స్వయానా జిల్లా మంత్రి సవితమ్మ విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ను ఫోన్ చేసి ఆదేశించినప్పటికీ విద్యాశాఖ అధికారుల్లో చలనం మాత్రం కనిపించడం లేదు. తెలుగు పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం కాక వలస కార్మికుల పిల్లలు పడే ఇబ్బందులు వర్ణనాతీతం. తమ పాఠశాలకు హిందీ పండిట్ ను నియమించి ఆదుకోవాలని శుక్రవారం వలస కార్మికుల పిల్లలు మోకాళ్లపై నిలబడి విద్యాశాఖ అధికారులు మొక్కుతూ విద్యాశాఖ అధికారులను వేడుకొన్న సంఘటన ప్రతి ఒక్కరి కళ్ళల్లో నీళ్లు తెప్పించాయి. ఉన్న ఊరిలో ఉపాధి లేక పొట్టకూటి కోసం పొట్ట చేత పట్టుకుని బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వందలాదిమంది వలస కార్మికులు హిందూపురం రూరల్ మండలానికి వచ్చారు. వీరందరూ తూమకుంట, గొల్లాపురం పారిశ్రామిక వాడలోని వివిధ పరిశ్రమల్లో పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. వీరి పిల్లలు సుమారు 100 మందికి పైగా తూమకుంట లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. తెలుగు పాఠశాల కావడంతో తెలుగులో చెప్పే పాఠాలు వలస కార్మికుల పిల్లలకు అర్థం కావడం లేదు. విద్యార్థులు పడే బాధను అర్థం చేసుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెనుకొండకు వెళ్లి జిల్లా మంత్రి సవితమ్మను కలిసి సమస్యను వివరించి, వెంటనే పాఠశాలకు హిందీ పండిట్ ను నియమించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి వెంటనే విద్యాశాఖ రీజనల్ డైరెక్టర్ కు ఫోన్ చేసి పాఠశాలకు హిందీ పండిట్ ను నియమించాలని ఆదేశించారు. ఆదేశించి ఆరు మాసాలు గడిచినప్పటికీ విద్యాశాఖ అధికారులు ఆ పాఠశాలకు హిందీ పండిట్ ను నియమించలేదు. అయినప్పటికీ నిరాశ చెందకుండా ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ అధికారులను వలస కార్మికుల పిల్లలు పడే బాధల గురించి వివరించి పదే పదే అడుగుతున్నప్పటికీ హిందీ పండిట్ నియమకంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడటం లేదు. చివరకు పాఠశాలలో చదివే వలస కార్మికుల పిల్లలందరూ కలిసి మోకాళ్లపై నిలబడి విద్యాశాఖ అధికారులు మీకు చేతులెత్తి మొక్కుతాం... మా పాఠశాలకు హిందీ పండిట్ ను నియమించి మమ్మల్ని ఆదుకోండి అంటూ వేడుకుంటున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారుల్లో చలనం వచ్చి పాఠశాలకు హిందీ పండిట్ ను నియమిస్తారా లేదా అని వేచి చూడాల్సి ఉంది.

## టమోటా వ్యాన్ ద్విచక్ర వాహనంపైకి దూసుకు వెళ్లడంతో ఒకరు మృతి..!.

ప్రజాభూమి,చంద్రగిరి:



నియోజకవర్గ పరిధిలోనికళ్యాణి డ్యాం సమీపంలో టమోటా వ్యాన్ అతివేగముగా ద్విచక్ర వాహనం పైకి దూసుకెల్లడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు.వివరాలు ఇలా ఉన్నాయి. కాశి పెంట్ల హెరిటేజ్ ఫ్యాక్టరీలో పాల సేకరణ విభాగం మేనేజర్ గా పనిచేస్తున్న మహబూబ్ బాషా(58 సం)విధులు ముగించుకొని స్వగ్రామమైన భాకరాపేటకుతిరిగి వెళు తుండగాకళ్యాణి డాం సమీపంలోఈ ప్రమాదం చోటుచేసుకుంది.చంద్రగిరి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కందారపు మురళికి మాతృవియోగం..!

ప్రజా భూమి, చంద్రగిరి:



సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిపిఎం సీనియర్ నేత కందారపు మురళీకి మాతృవియోగం కలిగింది.కందారపు రాజమ్మ (82) స్విమ్స్ ఆసుపత్రిలో గత వారం రోజులుగా చికిత్స పొందుతూ, నేటి మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కన్ను మూశారు. ఆమెకు కందారపు మురళితో పాటు మొత్తం నలుగురు పిల్లలుఉన్నారు.వృద్ధాప్య సమస్యలతో పాటు మెదడులో బ్లీడింగ్ ఏర్పడడంతో వారం రోజులుగా స్విమ్స్ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు.అంత్యక్రియలు శనివారం నాటి మధ్యాహ్నం కరకంబాడి రోడ్డులోని గోవింద ధామంలో జరుగుతాయని బంధువులు తెలిపారు..

**నేత్రదానం...**తమ తల్లి కందారపు రాజమ్మ నేత్రాలను రుయా ఆసు పత్రి 'ఐ' బ్యాంకుకు దానం చేసినట్లు సిపిఎం నేత కందారపు మురళి తెలిపారు.

## అతివేగం అనర్థాదాయకం

### లేపాక్షి ఎస్ఐ నరేంద్ర.

ప్రజాభూమి,లేపాక్షి:

జాతీయ రహదారిపై అతివేగం అనర్థదాయకమని లేపాక్షి ఎస్ఐ నరేంద్ర వాహనదారులకు సూచించారు. మండల పరిధిలోని చోళ సముద్రం టోల్ గేట్లో ఎస్సై నరేంద్ర శుక్రవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. పలు వాహనాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్సై ద్విచక్ర వాహన దారులకు పలు సూచనలు, సలహాలను అందజేశారు. ద్విచక్ర వాహనదారులు రహదారి నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించాలన్నారు. ఆటోలు అధిక లోడుతో వెళ్లరాదన్నారు. అధిక వేగం అనర్థాదాయక మన్నారు. తనిఖీల్లో పోలీసులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram, Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677